Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక




సంపుటి : 26 | సంచిక : 202 | హైదరాబాద్ | సోమవారం 15 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



అధికారంలోకి వచ్చి న మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఇప్పటివరకు 4 వేల ఖాళీలు కూడా భర్తీ చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి రూ. 4వేల హామీని కూడా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ప్రజలు కేటీఆర్, కేసీఆర్ ఉద్యోగాలు ఊడగొట్టారని విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డి.. ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు ఎందు కు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజ లు కాంగెరస్ అసమర్థ పాలనను ఇంకా రెండున్నర ఏళ్లు భరించాల్సి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 2014కు ముందు వేసవి వచ్చిందంటే హైదరాబాద్‌లో కరెంట్, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఉండేవని కేటీఆర్ గుర్తు చేశారు. బిందెలతో జనం ధర్నా చేసే పరిస్థితి ఉండేదన్నారు. కేసీఆర్ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేశామని, ఇంటింటికీ రక్షిత మంచినీటిని సరఫరా చేశామని పేర్కొన్నారు. వైద్యరంగం అభివృద్ధికి బీఆర్ఎస్ విశేష కృషి చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు.

# కోటిమంది కోటీశ్వరులా?

## ముందు ఒక్కో మహిళకు రూ.1.50 లక్షలు చెల్లించండి

- యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- హామీలు నెరవేరిస్తే పదవికి రాజీనామా: కేటీఆర్
- రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ నెరవేర్చలేదు
- కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్ సినిమా.. వారికి మిగిలింది ఎండ్ కార్డే
- సొంత పార్టీ నేతలకే రేవంత్ వెన్నుపోటు
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక ఖాయం
- నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్, జూన్ 14 (ప్రజాతీర్పు)

'కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.. ముందుగా వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2,500 చొప్పున గడిచిన రెండున్నర ఏళ్లు, వచ్చే రెండున్నర సంవత్సరాలకు సంబంధించి ఒక్కొక్కరికీ రూ.1.50 లక్షలు ఇవ్వాలి. అదే విధంగా రాష్ట్రంలోని 40 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు రూ.4వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాం డ్ చేశారు. హామీలను నెరవేర్చితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబం ధించి ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 1.25 లక్షలు బాకీ ఉందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనను అట్టర్ ఫ్లాప్‌గా కేటీఆర్ అభివర్ణించారు. సినిమా ట్రైలర్ చూడగానే హిట్ లేదా ప్లాప్ అని తెలిసినట్లే, కాంగ్రెస్ ప్రభు త్వం ఇంటర్‌వెల్‌కే ప్లాప్ అని తేలిపోయిందని, మిగిలింది ఎండ్ కార్డు మాత్రమేన న్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల

- మిగతా 2వ పేజీలో



## నేను చెప్పినా..

# నిర్లక్ష్యమేనా?

### వర్షాకాల సన్నద్ధతలో సమన్వయ లోపం: అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

- జూన్ 9న వర్షంతో 'క్యూర్'లో రోడ్లపై భారీ వరద.. ట్రాఫిక్ జామ్
- వాతావరణ శాఖ హెచ్చరించినా సిబ్బంది అప్రమత్తం కాలేదు
- మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వయ లోపం ఉందన్న సీఎం
- బాధ్యులైన అధికారులపై చర్యలకు సీఎస్, డీజీపీకి ఆదేశం
- ఇకపై వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టీకరణ
- అధికారులు, పోలీసులు రోడ్లపై ఉండాల్సిందేనని, అవసరమైతే తానూ రోడ్డు మీదకి వస్తానన్న ముఖ్యమంత్రి
- అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలకు హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 14 (ప్రజాతీర్పు)

కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో జూన్ 9న భారీ వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సైబరాబాద్‌తో పాటు అనేక ప్రాంతాల్లో రోడ్లను వరద ముంచెత్తి గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడం, నగరవాసులు ఇబ్బందులు పడటంపై మండిపడ్డారు. వర్షంతో పలుచోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికలు

- మిగతా 2వ పేజీలో

## సర్ పేరిట..

# ఓట్లు తొలగించే కుట్ర

### బీఆర్ఎస్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి : హరీశ్ రావు



హనుమకొండ జూన్ 14 (ప్రజాతీర్పు)

దేశవ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో పెద్ద ఎత్తున ఓట్లను తొలగిస్తూ కొన్ని రాజకీయ పార్టీలను దెబ్బతీస్తోందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. ఆదివారం హనుమ కొండలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొదటి దశలో ఫ్యామిలీ గ్రూప్ వింగ్ ప్రక్రియ జరుగుతోందని పేర్కొన్నారు. 2002లో ఓటు హక్కు కలిగి ఉన్నట్లు ఆధారం ఉంటే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలను కూడా అందులోనే చేర్చుతారని తెలిపారు. ఫ్యామిలీ గ్రూపింగ్ పూర్తయితే ఓట్లన్నీ బాగానే ఉన్నట్లేనని పేర్కొన్నారు. ఓట్ల తొలగింపుపై బీఆర్ఎస్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సహకరించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో 60 లక్షలు, తమిళనాడులో 40 లక్షల ఓట్లు తొలగించారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్, బీఆర్ఎస్ అభిమానుల ఓట్లను తొలగిస్తే హైకో ర్టుకు వెళ్తామని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు నిర్ణయానికి వచ్చారని చెప్పారు. రాష్ట్రంలో అన్ని పథకాలలో స్కాములు జరుగుతున్నాయని ఆరోపించారు. సింగరేణిలో

- మిగతా 2వ పేజీలో



## మెట్రో రెండో దశకు ఇప్పటికే

# సూత్రప్రాయ ఆమోదం

### 50 శాతం నిధులివ్వడానికి కేంద్రం సిద్ధం

### ఈ అంశంపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట : కేంద్ర ప్రభుత్వం మెట్రో రెండో దశకు ఇప్పటికే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని 50 శాతం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా భాజపా ఎంపీలు రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రాహుల్, సోనియా, ప్రియాంకాగాంధీలు ఇచ్చిన హామీల ఆధారంగానే తెలంగాణ ప్రజలు ఓట్లు వేశారని, రెండున్నరేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆదివారం హైదరాబాద్ అంబర్‌పేటలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ భాజపా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం 55 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

- మిగతా 2వ పేజీలో

# సవాళ్లకు పరిష్కారాల భారత్



### మానవ కేంద్రీకృత ఆవిష్కరణలు, సాంకేతికతలపై దృష్టి పెట్టాం

### నూతన ఆవిష్కరణ అనేది భారతదేశ డీఎన్‌ఏలోనే ఉంది

### 'భారత్ ఇన్నోవేట్స్'లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

-2లో



-2లో

# హక్కుల కోసం కాక్రోచ్ ఉద్యమం

- లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్‌రాజీనామా చేయాలి
- విద్య, పర్యావరణమేదేశ భవిష్యత్: వాంగ్ చుక్
- యువత ఉద్యోగాలు కోల్పోతే ఎవరూ జవాబు చెప్పరేంటి?: ప్రొ.నాగేశ్వర్
- ప్రజలఉద్యమంగా మారాలి: ఆకునూరి మురళి
- హైదరాబాద్‌లో కాక్రోచ్ జనతా పార్టీ నిరసన



# వెలుగుల సింగరేణి

### సంస్థను కాపాడుకోవడం మన బాధ్యత

### అభివృద్ధికి సమష్టిగా కృషిచేద్దాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మంచిర్యాల, జూన్ 14: వందల ఏండ్ల చరిత్ర ఉన్న సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధి కి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌ను సందర్శించారు. ఓపెన్ కాస్ట్ మైన్ సందర్శనలో భాగంగా రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అం శాలతో పాటు గ్రేడ్

- మిగతా 2వ పేజీలో

### మెట్రో రెండో దశకు ఇప్పటికే

## సూత్రప్రాయ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి సిద్ధంగా ఉందని, అందుకు నిధులు అందిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరవాసులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.13 లక్షల కోట్లకు పైగా సహాయం, ప్రాజెక్టులను అందించిందన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందనే అంశంపై రేవంత్‌రెడ్డిని బహిరంగ చర్చకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఇతరుల రాజీనామాలు కోరే రేవంత్‌రెడ్డి ఒక రోజు వర్షానికే నగరంలో ప్రాణనష్టం సంభవించిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. మున్సిపల్ మంత్రిగా వైఫల్యం చెందిన ఆయనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని వారిది ఒక్కటే ఎజెండా అని ఆరోపించారు. ఎంపీ డా.కె.లక్ష్మణ్, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంరావు, భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రమేశ్‌యాదవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ పేరిట.. ఓట్లు తొలగించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

మాయమైన 40లక్షల టన్నుల బొగ్గుపై ఆధారాలతో బయటపెట్టాలని, లేకుంటే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాయమైన బొగ్గుపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడలేదన్నారు. దొంగచేతికి తాళం ఇచ్చినట్లు బొగ్గు మాయంపై విచారణ చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు.

## వెలుగుల సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

10, 11 బొగ్గు ఉత్ప త్తి, బొగ్గు నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంచిర్యాల ఎమ్మెల్యేల ప్రేమ్‌సాగర్‌రావు, ఎమ్మె ల్సీ దండే విఠల్, సింగరేణి సిఅండ్ఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతి, కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎగ్గడి భాస్కర్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, సింగరేణి కార్మిక సంఘం ప్రతినిధి జనక్ ప్రసాద్ లతో కలిసి మాట్లాడారు. సింగరేణి సంస్థ మనుగడ కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని భట్టి అన్నారు. కార్మికులు శ్రమ, చె మటతో బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థను అభివృద్ధి చేయడమే కాకుండా దేశానికి వెలుగులు అందిస్తున్నారని, వారి ఆత్మ గౌరవం కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వీటిని అపహాస్యం చేస్తూ కొంత మంది అస త్య ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అని, ఇందులో ప్రతి అంశం పారదర్శకంగా జరుగుతుందని, సింగరేణి సంస్థ తెలంగాణ ఆస్తి అని అన్నారు. కార్మికుల ఆరోగ్య కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి పిల్లల విద్యకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగరేణి కార్మికులకు కోటి 25 లక్షల రూపాయల ప్రమాద భీమా కల్పించామని, సింగరేణి కార్మికుల పిల్లలకు యుపిఎస్‌సి పరీక్షలు, ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వ యంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమం దిశగా కృషి చేస్తున్నామన్నారు. అంతకుముందు మొక్కలు నాటి, నీరు పోశారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మం చిర్యాల మేయర్ ధర్ని మధుకర్, సింగరేణి డైరెక్టర్లు గౌ తం పొట్రు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్ రావ్, ఈడి కోల్ మూమెంట్ వెంకన్న జాదవ్, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘు కుమార్, శ్రీరాంపూర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేను చెప్పినా.. నిర్లక్ష్యమేనా?

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. వర్షాకాల సన్నద్ధతపై జూన్ 1న సమీక్ష సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని చెప్పడంతో పాటు తాను అనేక సూచనలు చేశానని..అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 9వ తేదీన వర్షం సమయంలో, ఆ తర్వాత మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వయం లోపించిందన్నారు. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌లను ఆదేశించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఆదివారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

### పోలీస్ కమిషనర్, అవసరమైతే నేనూ..

'అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇకపై వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి. అలసత్వంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు. వాతావరణ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి. వర్షం సమయంలో పురపాలక, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు పోలీసులూ క్షేత్రస్థాయిలో ఉండాల్సిందే. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపైకి రావాల్సిందే. అవసరమైతే నేను కూడా రోడ్డుపైకి వస్తా.

### ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు

వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను డీజీపీ తక్షణమే భర్తీ చేయాలి. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించను. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలి. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలి. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలి. వర్షం సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలి.

### ఇంజనీర్లు ప్రాజెక్టుల వద్దే ఉండాలి

వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలి. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలి. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలి. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వెంటనే మంజూరు చేయాలి..' అని సీఎం ఆదేశించారు.

### విత్తనాలు, యూరియాపై దృష్టి పెట్టండి

'వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలలి. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలి. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలి. యూరియా నిల్వ, పంపణి కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలి. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన 8 రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.

# కోటిమంది కోటీశ్వరులా?

(మొదటి పేజీ తరువాయి)



సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ రెండున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఒక్క హామీని కూడా అమలు చేయ లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి న మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఇప్పటివరకు 4 వేల ఖాళీలు కూడా భర్తీ చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి రూ. 4వేల హామీని కూడా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ప్రజలు కేటీఆర్, కేసీఆర్ ఉద్యోగాలు ఊడగొట్టారని విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డి.. ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు ఎందు కు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజ లు కాంగెరస్ అసమర్థ పాలనను ఇంకా రెండున్నర ఏళ్లు భరించాల్సి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజలు ఎన్ను కున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకొని ప్రజాతీర్పును అవమానించారని ఆరోపించారు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయని, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయటం కాంగ్రెస్‌కు సాధ్యం కాదన్నారు.

### మీనాక్షి నటరాజన్‌పై దొంగ కేసు!

సొంత పార్టీ నేతలకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి రేవంత్ అని.. కేటీఆర్ విమర్శిం చారు. మీనాక్షి నటరాజన్‌పై తప్పుడు కేసు పెట్టించడం రేవంత్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమన్నారు. మీనాక్షి నట రాజన్ నిజాయితీగల మనిషి, రాహుల్‌గాంధీకి నమ్మినబంటు అని పొగుడు తూనే.. ఆమెపై రేవంత్‌రెడ్డి కుట్ర చేశారని ఆరోపించారు. తెలంగాణలో భూములు, కాంట్రాక్టులు అమ్ముకుంటున్నాడు, అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతున్నాడని మీనాక్షి నటరాజన్ రాహుల్‌కు ఫిర్యాదు చేసినందుకే రేవంత్ పగపట్టి, ఆమెపై హైదరాబాద్‌లో దొంగ కేసు పెట్టించి, ఆ వివరాలు బీజేపీకి ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్ చేసిన కుట్ర సమాచా రం తెలియక ఆమె రాజ్యసభకు నామినేషన్ వేసిందన్నారు. సొంతపార్టీ నేతలకే గుండుకొట్టి, శఠగోపం పెట్టిన దొంగ రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. హిట్లర్ ను ఆదర్శంగా తీసుకుంటున్నానని సీఎం ప్రకటించడం సిగ్గుచేటన్నారు. పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా కట్టించకుండా.. హైడ్రా పేరుతో ఉన్న ఇండ్లను కూల్చ డం దుర్మార్గమన్నారు.

### కాంగ్రెస్ పాలనలో విద్యుత్, తాగునీటికి కటకట

2014కు ముందు వేసవి వచ్చిందంటే హైదరాబాద్‌లో కరెంట్, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఉండేవని కేటీఆర్ గుర్తు చేశారు. బిందెలతో జనం ధర్నా చేసే పరిస్థితి ఉండేదన్నారు. కేసీఆర్ వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేశామని, ఇంటింటికీ రక్షిత మంచినీటిని సరఫరా చేశామని పేర్కొన్నారు. వైద్యరంగం అభివృద్ధికి బీఆర్ఎస్ విశేష కృషి చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. నాలుగు టిమ్స్ ఆస్పత్రులు, వెయ్యి పడకల ఆస్పత్రి, 350 బస్తీ దవాఖానల ఏర్పా టు, బసవతారకం ఆస్పత్రిలో ధర్మశాలల నిర్మాణం,.. ఇలా మరెన్నో కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో ఒక్క పెద్ద ఆస్పత్రి కూడా నిర్మించపోవడం వారి అసమర్థతకు నిదర్శనమన్నా రు. రూ.5 అన్నపూర్ణ భోజన పథకం ప్రారంభించామని, ఈ పథకం పేరును తొలగించి ఇందిరమ్మ పేరు పెట్టడం కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

### చరిత్ర కలిగిన పార్టీ బీఆర్ఎస్: తలసాని

ఎంతో చరిత్ర కలిగిన ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించకుంటే రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి అయ్యేవారేనా? అని ప్రశ్నించారు. ఉన్న సిటీలో నీళ్లివ్వలేని రేవంత్‌రెడ్డి.. ఫ్యూచర్ సిటీ నిర్మిస్తారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఖైరతాబాద్ నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని, అధికారంలోకి వస్తే ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఉప ఎన్నిక వస్తే గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని, పజా సమస్యలపై పోరాడాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు కూడా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### ఖైరతాబాద్ ఉపఎన్నికకు సిద్ధం కావాలి

దానం నాగేందర్ వల్ల ఖైరతాబాద్ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నిక రావడం ఖాయ మని, గులాబీ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాదిరిగా దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందని, ఇప్పటి నుంచే బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబి తా ప్రత్యేక సమగ్ర సరవణ నేపథ్యంలో బాధ్యతంగా పనిచేయాలని, ప్రతి ఓటను కీలకంగా భావించాలని సూచంచారు. రికార్డు స్థాయిలో పార్టీ సభ్యత్వం చేయించాలని కోరారు. త్వరలో కొత్త కమిటీలు వేస్తామని, ఆశావహులు ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలన్నారు. జనగణన, ఓటరు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారికి దిశానిర్దేశం చేశారు.

# హక్కుల కోసం కాక్రోచ్ ఉద్యమం

**లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్‌రాజీనామా చేయాలి.. విద్య, పర్యావరణమేదేశ భవిష్యత్: వాంగ్ చుక్**

- యువత ఉద్యోగాలు కోల్పోతే ఎవరూ జవాబు చెప్పరేంటి?: ప్రొ.నాగేశ్వర్
- ఉద్యమంగా మారాలి: ఆకునూరి మురళి
- కాక్రోచ్ జనతా పార్టీ నిరసన

హైదరాబాద్: దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ ఆదివారం హక్కుల కోసం నగరంలోని ధర్నాచౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. పరీక్ష పత్రాల లీకేజీలు, విద్యావ్యవస్థలో నెలకొన్న అవకతవకలు, ప్రభుత్వ పాఠశాలల దయనీయ స్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నీట్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్‌తోపాటు పెద్దసంఖ్యలో యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాంగ్‌చుక్ మాట్లాడుతూ., నీట్ పరీక్షల లీకేజీ వంటి ఘటనలపై ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ... కోట్లాది యువత భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశాల్లో జవాబుదారీతనం అవసరమన్నారు. ఈ నిరసనను ఇప్పటికీ ఒక విజ్ఞప్తిగా చూస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే ఇది పెద్ద ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. హైదరాబాద్ యువత చూపిన శాంతియుత, శక్తివంతమైన నిరసన దేశానికి ఆదర్శమన్నారు. 'నేను అనేక నగరాల్లో ఇలాంటి ఉద్యమాల్లో పాల్గొన్నాను. కానీ హైదరాబాద్‌లో నేను చూసిన శాంతి నిరసన మరెక్కడా చూడలేదు' అని చెప్పారు. భారత్ గొప్ప దేశంగా మారాలంటే విద్య, పర్యావరణ పరిరక్షణే ప్రధాన అంశాలుగా మారాలని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. 'విద్య ద్వారా రాబోయే తరాలకు పునాదులు వేయాలి. మీరు చెట్లను, అడవులను, నదులను రక్షిస్తున్నారు. ఇది దేశానికే గర్వకారణం' అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెజారిటీ పిల్లలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో చదువుకుంటున్నారన్నారని, ఇలా అయితే, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ ఎలా సాకారమవుతుందని ప్రశ్నించారు. శాంతియుత నిరసనలో పాల్గొంటే తమ పిల్లల స్కూల్ అడ్మిషన్‌కు ఇబ్బందులు వస్తాయేమో అని భయపడే పరిస్థితి దేశంలో ఉండటం సిగ్గుచేటన్నారు.

### యువత భవిష్యత్తుతో ఆడుకోవద్దు: ప్రొ.నాగేశ్వర్

నీట్, సీబీఎస్ఈ సహా అనేక పరీక్షల్లో జరిగిన లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ప్రొ.నాగేశ్వర్ డిమాండ్ చేశారు. 'ఒకప్పుడు రైల్వే ప్రమాదం జరిగితే లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామా చేశారు. కానీ ఇప్పుడు వేలాది విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతున్నా బాధ్యత తీసుకునే రాజకీయ నాయకులు కనిపించడం లేదు. ఇదే మన రాజకీయ పతనం" అని ఆయన వ్యాఖ్యానించారు. "పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగితే బంగారం కొనొద్దంటారు. కానీ యువత ఉద్యోగాలు కోల్పోతే ఎవరూ జవాబు చెప్పరు' అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.వేల కోట్ల రాయితీలు ఇస్తూ, ఉద్యోగాలను తొలగించడం అన్యాయమన్నారు. మహిళలపై నేరాలు జరిగినప్పుడు బాధితులనే ప్రశ్నించే ధోరణి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'వ్యవస్థను ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్, చైనా ఏజెంట్, దేశద్రోహి అంటారు. కానీ మేము భారతమాత బిడ్డలం, భగత్ సింగ్ వారసులం' అంటూ నినాదాలు చేశారు. మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ ఇది సోషల్ మీడియాలో ఆగ్రహంతో ఆగిపోవద్దు, ప్రజా ఉద్యమంగా మారాలని పిలుపునిచ్చారు. దేశంలోని సంపద అంతా ఎక్కడికి వెళ్తోంది.? దేశంలో నిరుద్యోగ పరిస్థితి ఎందుకు ఇలా నెలకొందని ప్రశ్నించారు. 'యువతను కాక్రోచ్‌లుగా పేర్కొనడం సమంజసం కాదు. దేశంలో ఆరు శాతం మంది యువతకు మాత్రమే నైపుణ్యాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులకు అన్యాయం చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌ను జైలుకు పంపాలి' అని అన్నారు.

# సవాళ్లకు పరిష్కారాల భారత్

- మానవ కేంద్రీకృత ఆవిష్కరణలు, సాంకేతికతలపై దృష్టి పెట్టాం
- నూతన ఆవిష్కరణ అనేది భారతదేశ డీఎన్ఏలోనే ఉంది
- 'భారత్ ఇన్నోవేట్స్'లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి




పారిస్: భారత్ ఇకపై ప్రపంచ దేశాల పరిష్కారాలను వినియోగించుకునే దేశం మాత్రమే కాదని.. సవాళ్లకు పరిష్కార మార్గాలు సూచించే దేశంగా మారుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మానవ కేంద్రీకృత ఆవిష్కరణలు, సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై భారత్ దృష్టిపెట్టినట్లు వెల్లడించారు. మోదీ ఆదివారం ఫ్రాన్స్‌లోని నైస్ సిటీలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్'కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇండియా, ఫ్రాన్స్ సహా వివిధ దేశాల స్టార్టప్ కంపెనీలు పాల్గొన్నాయి. నూతన ఆవిష్కరణలు, సమ్మిళితత్వం వేర్వేరు కాదని... అవి పరస్పర ఆధారితమని తాము నిరూపించిట్లు మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ఏ ఆవిష్కరణ గొప్పతనమైనా కేవలం దాని విలువలో కాకుండా, మానవ జీవితాలపై అది చూపే ప్రభావంపై ఆధారపడి ఉంటుందని ఉద్ఘాటించారు. దశాబ్దం క్రితం వరకు ప్రపంచం భారతదేశాన్ని సాంకేతికతను స్వీకరించే దేశంగా చూసేదని, నేడు దేశం సాంకేతికతను అందించే దేశంగా ఎదుగుతోందని హర్షం వ్యక్తంచేశారు. అంతేకాకుండా తమ దేశం సృష్టించే ఆవిష్కరణలు, అందించే పరిష్కార మార్గాలు మానవాళికి ప్రయోజనం చేకూరుస్తాయని వెల్లడించారు. 'భారత్ ఇన్నోవేట్స్'లక్ష్యం ఇదేనని అన్నారు. సమ్మిళిత, మానవ--కేంద్రీకృత సాంకేతికత, నూ తన ఆవిష్కరణల ప్రాముఖ్యతను ప్రస్తావించారు.

### సాంకేతిక విప్లవంతో కొత్త అవకాశాలు

అత్యాధునిక సాంకేతికత, అణు శక్తి, రక్షణ, ఆవిష్కరణలతో సహా పలు కీలక రంగాల్లో తన ప్రభుత్వం సంస్కరణలు చేపట్టినట్లు ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఈ సంస్కరణల పరంపర ఇక్కడితో ఆగదని, ఇది కొనసాగుతూనే ఉంటుందని తేల్చిచెప్పారు. ఇండియా నుంచి వెలువడే స్టార్టప్‌ల సంఖ్య అనేక రెట్లు పెరుగుతూనే ఉంటుందన్నారు. వివిధ దేశాల మధ్య సంఘర్షణలు, తీవ్రతరమవుతున్న వాతావరణ మార్పుల వల్ల ప్రపంచం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని మోదీ గుర్తుచేశారు. అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ అవకాశాలు సైతం విస్తృతంగా అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అంతరిక్ష సాంకేతికతలు, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ మానవాళి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని వెల్లడించారు. ఇవి మానవ నాగరికతలో తదుపరి అధ్యాయానికి ప్రాతినిధ్యం వహిస్తాయని అన్నారు. ప్రతి సాంకేతిక విప్లవం మానవాళికి ఒక కొత్త అవకాశాన్ని కల్పిస్తుందని వివరించారు. ప్రపంచం కోసం, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్ అనేక ఆవిష్కరణలు చేస్తోందని పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణ అనేది దేశం డీఎన్ఏలోనే ఉందని స్పష్టంచేశారు. భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఒక ప్రత్యేక భాగస్వామ్యం ఉందని వెల్లడించారు. ఇందులో అనుబంధం, దృఢ విశ్వాసం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ పునాది ఆధారంగానే గత కొన్నేళ్లుగా ఉమ్మడిగా కొత్త కార్యక్రమాలను ప్రారంభించామని మోదీ చెప్పారు.

### ఆవిష్కరణల దేశం భారత్: మేక్రాన్

కృత్రిమ మేధ, వాతావరణ మార్పుల నియంత్రణ వంటి కీలక రంగాల్లో భారత్, ఫ్రాన్స్ మధ్య నిజమైన భాగస్వామ్యం ఉందని ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ చెప్పారు. భారత్ ఒక ఆవిష్కరణల దేశమని ప్రశంసించారు. 'భారత్ ఇన్నోవేట్స్'ప్రోగ్రామ్‌లో ఆయన మాట్లాడారు. 'మేక్--ఇన్--ఇండియా'ను గౌరవిస్తున్నామని తెలిపారు. ఇందులో వివిధ రంగాల్లో ఫ్రాన్స్ ఇందులో భాగస్వామిగా ఉందని వివరించారు. చిన్న మాడ్యులర్ రియాక్టర్ల రంగంతో సహా పౌర అణు ఇంధన రంగంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకొనేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. 'భారత్ ఇన్నోవేట్స్'లో స్టార్టప్‌ల ఎగ్జిబిషన్‌ను మోదీ, మేక్రాన్ తిలకించారు. నూతన ఆవిష్కర్తలు, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ, రక్షణ, అంతరిక్షం, ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, క్లీన్ ఎనర్జీ తదితర రంగాలకు చెందిన స్టార్టప్‌లు ఇందులో పాల్గొన్నాయి. గతంలో ఇండియాలోని జైపూర్‌లో జరిగిన ఆర్ట్ రెసిడెన్సీకి హాజరై, భారతీయ సంస్కృతి, కళల నుంచి స్ఫూర్తి పొందిన ఇద్దరు ఫ్రెంచ్ కళాకారులు తయారు చేసిన కళాకృతులను 'భారత్ ఇన్నోవేట్స్'లో ప్రదర్శించగా మోదీ, మేక్రాన్ తిలకించారు.



## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధుల మంజూరు

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 14**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని సాంగ్వి గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, తెలియజేశారు.గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నూతన భవనాన్ని నిర్మించేందుకు ఈ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ భోజేందర్ తో పాటు నాయకులకు ప్రోసిడింగ్ కాపీని అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు.

## తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా గద్దల ధర్మేందర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 14**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణాలోని హనుమాన్ బస్తికి చెందిన గద్దల ధర్మేందర్ కు తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ చైర్మన్ నరాల సత్యనారాయణ,వైస్ చైర్మన్ తోట శంకర్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోగర్ల రాజేశం, మరియు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా గద్దల ధర్మేందర్ మాట్లాడుతూ 2001 నుండి 2014 వరకు తెలంగాణ కోసం రైల్ రోకో రాష్ట్ర రాస్తారోకో మరి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు గాడ్డి గారివిఠల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 14**



నిర్మల్ జిల్లాతానుర్ మం డలంలోని దాగాం గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయల సీసీ రోడ్డు ప్రొసీడింగ్ కాపీని గ్రామ సర్పంచ్ కు అందజేయడం జరిగింది. నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముధోల్ మాజీశాసనసభ్యులు గాడ్డి గారి విఠల్ రెడ్డికి గ్రామం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాయినాథ్, సీనియర్ నాయకులు పి. గోవింద్ ఉన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేత :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 14**



సింగరేణి మెడికల్ ఇన్‌వాలిడ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు డిపెండెంట్ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ , మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , గండ్ర సత్యనారాయణ , సింగరేణి కార్మిక నాయకులు సీతారామయ్య , జనక్ ప్రసాద్ , చారి , సింగరేణి సీఎండీ, జనరల్ మేనేజర్లు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గార్లతో కలిసి బెల్లంపల్లి ఎమ్మెల్యే గౌరవ గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ సింగరేణి సంస్థ చరిత్రలో తన తండ్రి, మాజీ కేంద్ర మంత్రివర్యులు స్వర్గీయ కాక గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1992లో లేబర్ మరియు టెక్స్టైల్ మంత్రిగా ఉన్న సమయంలో సింగరేణి సంస్థ బి.ఐ.ఎఫ్.ఆర్ కింద ఎన్ ఎం డి సి 450 కోట్ల రూపాయలు 24 గంటల్లో కట్టకపోతే ఈ సింగరేణి బి ఐ ఎఫ్ ఆర్ కి పంపించే కార్యక్రమం చేశారు అప్పుడు ఢిల్లీలో ఆనాటి ప్రధానమంత్రి తో మాట్లాడి సంస్థను కాపాడిన ఘనత కాక వెంకటస్వామి దేనని తెలిపారు. ఆ సమయంలో లక్షకు పైగా కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ లో జరిగిన పరిణామాల నేపథ్యంలో అప్పటి ప్రధానిని కలిసి సింగరేణిని కాపాడిన విషయం గర్వకారణమని, కార్మికుల పట్ల తన తండ్రికి ఉన్న గౌరవం అపారమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అలాగే 2004లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను కార్మిక శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు సింగరేణి కార్మికులకు బోనస్ అందించిన విషయం వైయస్సార్ నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 335 మంది సింగరేణి డిపెండెంట్లకు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మరియు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు అందజేశారు. నియామకాలు పొందిన వారందరికీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు.



## అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా ఘనంగా అన్నప్రసాద వితరణ

**కోరుట్ల, జూన్ 14 (ప్రజాతీర్పు)**

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో పవిత్రమైన అన్నపూర్ణ అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సుమారు 800 మంది భక్తులు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు దేవాలయంలో అన్నపూర్ణ అమ్మవారికి ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. కోరుట్ల పటేల్ రోడ్డులోని శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయం 67వ వార్షికోత్సవం కూడా ఇదే రోజున జరగడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి,పర్యావరణ హిత విధానాలను అనుసరిస్తూ అన్నప్రసాద వితరణ చేపట్టడం పట్ల భక్తులు, స్థానికులు నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సనాతన ధర్మ ప్రచారంతో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, సేవకులు మరియు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.



## వేములవాడ - సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 14:**

వేములవాడ నియోజకవర్గం పరిధిలోని బొల్లారం గ్రామంలో, వేములవాడ-- సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన రూ.23 కోట్ల వ్యయంతో బొల్లారం నుండి సిరికొండ వరకు చేపట్టనున్న ఈ రహదారి విస్తరణ పనులకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. భిన్న ధ్రువాలైన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బీజేపి కాంగ్రెస్ ఒకే వేదికపై కలవడం స్థానికంగా చర్చనీయంగా మారింది. ఇట్టి కార్యక్రమంలో ఇరువురు నేతలు ఒకే వేదికపై కలవడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఒకే గాజామాలతో ఇద్దరిని సత్కరించారు. ఈ అభివృద్ధి పనులతో ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు మరింత సౌలభ్యం కలగనుందని, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలులో జగిత్యాల చైత్రయాత్ర...

- రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 14.**

మంత్రి నుంచి సర్పంచ్ , వార్డు మెంబర్ వరకు.. ప్రజల నుంచి అధికారుల వరకు అందరి భాగస్వామ్యంతో ఘన విజయం. జగిత్యాల జిల్లా గత 99 రోజులుగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజా చైతన్య కార్యక్రమాలకు వేదికగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి శాసనసభ నియోజకవర్గాల్లో విజయవంతంగా అమలై ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో గ్రామ, మండల, మున్సిపల్, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, అధికారులు, స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను ప్రజా ఉద్యమంగా మార్చారు.

### రైతు సంక్షేమానికి పెద్ద పీట

వ్యవసాయమే జగిత్యాల జిల్లా ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఫలాలు 99 రోజుల కార్యక్రమంలో విస్తృతంగా ప్రజలకు చేరాయి. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కలిపి 1,78,489 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.131 కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించారు. 275 రైతు బీమా క్లెయిమ్‌లను పరిష్కరించి రూ.13.01 కోట్ల ఆర్థిక సహాయాన్ని రైతు కుటుంబాలకు అందజేశారు. రైతు వారోత్సవాల్లో భాగంగా రైతు వేదికల్లో ఆధునిక వ్యవసాయం, సేంద్రియ సాగు, పంటల వైవిధ్యీకరణ, నీటి యాజమాన్యం, మట్టి పరీక్షలు, వ్యవసాయ యాంత్రీకరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

### సంక్షేమ పథకాలతో లక్షలాది కుటుంబాలకు భరోసా

జిల్లాలో 38,417 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వేలాది కుటుంబాలకు ఆహార భద్రత కల్పించారు. మహాలక్ష్మి పథకం కింద 1,61,896 మంది మహిళలు అర్హులుగా గుర్తించబడ్డారు. 55,65,913 గ్యాస్ సిలిండర్లకు రూ.22.42 కోట్ల సబ్సిడీ అందించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 7,680 ఇళ్లకు అనుమతులు మంజూరు చేయగా, 6,370 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పటికే 1,146 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గృహజ్యోతి పథకం కింద 1,71,437 కుటుంబాలకు రూ.147.49 కోట్ల ప్రయోజనం అందింది.

### యువత భవిష్యత్తుకు బలమైన పునాది

నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటీసీ) ఏర్పాటుకు చర్యలు వేగవంతమయ్యాయి. జగిత్యాల ఏటీసీలో సీఎన్‌సీ లాథ్ మెషిన్ ఆపరేషన్, ప్రోగ్రామింగ్, ఆటోమేషన్, రోబోటిక్ వెల్డింగ్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను ప్రారంభించి యువతకు ఆధునిక నైపుణ్యాలు అందిస్తున్నారు. జిల్లాలో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జగిత్యాలలో రూ.200 కోట్ల వ్యయంతో పాఠశాల పనులు పురోగతిలో ఉండగా, ధర్మపురిలో మరో పాఠశాలకు పరిపాలనా అనుమతులు లభించాయి.

### పరిశ్రమలు.. ఉపాధి అవకాశాలు

జిల్లాలో 14 పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు నమోదయ్యాయి. వాటి ద్వారా రూ.9.59 కోట్ల పెట్టుబడులు, 129మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

### పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రత కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన పొందాయి. గ్రామాలు, పట్టణాల్లో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించి కాలువలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ప్లాస్టిక్ నిర్మూలన, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, కార్యాలయ నిర్వహణ, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు స్వయంగా శ్రమదానంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

### హరిత జగిత్యాల దిశగా

పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా భారీ స్థాయిలో మొక్కలు నాటారు. నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 5కె రన్ కార్యక్రమాలు వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విశేష చైతన్యాన్ని తీసుకువచ్చాయి.

### మహిళా సాధికారతకు కొత్త బలం

మహిళా సంక్షేమ వారోత్సవాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక స్వావలంబన, బ్యాంకు లింకేజీలు, సూక్ష్మ వ్యాపారాలు, డిజిటల్ లావాదేవీలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. "సేఫ్ మదర్స్ డే" కార్యక్రమాల ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు, పోషకాహార మార్గదర్శకాలు అందించారు. ధర్మపురి నియోజకవర్గంలో అర్హత గల మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టారు.

### విద్య, యువత, సామాజిక చైతన్యానికి ప్రత్యేక కార్యక్రమాలు

విద్యా వారోత్సవాల్లో సైన్స్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించారు.ల ధర్మపురి నియోజకవర్గంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ భద్రత, ఓటరు చైతన్యం, బాల్య వివాహాల నిరోధం, మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

### 99 రోజుల ప్రగతి... జగిత్యాల జిల్లాకు కొత్త గుర్తింపు

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గడప దాకా చేరాయి. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, విద్యా వికాసం, యువత నైపుణ్యాభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక రంగాల్లో జిల్లా ముందడుగు వేసింది. మంత్రి నుంచి గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్ వరకు, ప్రజా ప్రతినిధుల నుంచి సాధారణ ప్రజల వరకు, అధికారుల నుంచి స్వచ్ఛంద సంస్థల వరకు అందరి భాగస్వామ్యంతో సాగిన ఈ 99 రోజుల ప్రణాళిక జగిత్యాల జిల్లాలో ప్రజా భాగస్వామ్య పాలనకు చిరస్మరణీయ ఉదాహరణగా నిలిచింది. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలును వేగవంతం చేసిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజల, అధికారుల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. తెలంగాణను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కీలక పాత్ర పోషించిందని మంత్రి అన్నారు.

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

జగిత్యాల నియోజకవర్గంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా విస్తృత చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు సంక్షేమ పథకాలు, పేదలకు గృహాల నిర్మాణం వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

### జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్...

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జగిత్యాల జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, అవగాహన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాల సాధనకు కృషి చేశామని చెప్పారు. జిల్లాలో రైతు భరోసా, రైతు బీమా, మహాలక్ష్మి,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాల అమలులో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుందని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# కురవి మండల కేంద్రంలో ఓటరు నమోదు,సవరణ (యస్ ఐ ఆర్) అవగాహన సదస్సు

- ప్రసంగిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే,డిఎస్ రెడ్యా నాయక్...

**కురవి జూన్ 14 (ప్రజా తీర్పు)**



ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఓటరు నమోదు మరియు సమగ్ర సవరణ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి,బి ఎల్ ఓ లు నిజమైన ఓటర్లకు అన్యాయం చేయకుండా మన కార్యకర్తలు అలర్ట్ గా ఉండాలని అన్నారు.బీజేపీ పార్టీ తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను ఉంచుకొని,వేరే పార్టీ కార్యకర్తలను ఓటరు లిస్టు నుంచి తొలగించే కుట్ర ప్రయత్నాలు చేస్తుందని దీనిని మనం ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని అన్నారు.త్వరలో పార్టీ సభ్యత్వాలు మొదలు కానున్నాయని కార్యకర్తలు అందరు ముందుండి బి ఎల్ ఏ ల సహకారంతో సభ్యత్వాలు చేయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గుగులోతు రవినాయక్, సర్పంచ్ బాదావత్ లక్ష్మీ – రాజునాయక్,నూతక్కి సాంబశివ రావు,కొణతం విజయ్,సంగెం భరత్,రాగం వీరభద్రం, వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లు వీరన్న,వినోద్,వెంకన్న, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాధే నాగయ్య,ఇరుగు వెంకన్న,మాజీ సర్పంచ్ లు మూడ్ శ్రీనివాస్,బాదావత్ రవి,డి.శ్రీనివాస్,దేవరశెట్టి మల్చుర్,గజ్జెల్లి సత్యనారాయణ, ఆమెడ వెంకన్న,కానుగంటి సత్యనారాయణ,మేక శ్రీనివాస్ రెడ్డి,దడిగల రవి, బానోత్ యుగంధర్,బాదావత్ రూపల, బాదావత్ లక్ష్మణ్, మండల రాములు, చంటి, పడిదల నారాయణ, పడిదల వెంకన్న, మారిపల్లి వీరన్న,సంగెం వీరభద్రం,బాజా నాగన్న, కృపాకర్,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంచిర్యాల : తెలంగాణ ఉద్యమ కళాకారుల సేవలు చరిత్రలో చిరస్మరణీయం ఎంపీ గడ్డం వంశీకృష్ణ :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 14**

మంచిర్యాల : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యమ కళాకారులు పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, వారి త్యాగాలు, కృషి తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఉద్యమ కళాకారుల సన్మాన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ కళాకారులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకెళ్లడంలో కళాకారుల పాత్ర కీలకమైందన్నారు. పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమ విజయానికి వారు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తుంచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్,అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ కళాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## చెంగిచెర్ల లో అంగరంగ వైభవంగా కొత్త రవి గౌడ్ జన్మదిన వేడుకలు

- మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా సన్మానం.

**బోడుప్పల్, జూన్ 14 (ప్రజాతీర్పు):**

చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం చెంగిచెర్లలోని కేఆర్ఎల్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కొత్త రవి గౌడ్‌ను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి వేడుకలను ఆనందంగా జరిపారు. ఈ సందర్భంగా బోడుప్పల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కొత్త రవి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ కొత్త రవి గౌడ్ ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజాసేవలో మరింత గుర్తింపు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో సాగి, అభిమానులు మరియు నాయకుల మధ్య ఐక్యతను ప్రతిబింబించింది.



## దళిత, బహుజనులు చైతన్యం కావాలి

- విద్య, వైద్య, రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణించాలి.
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య.

**బోడుప్పల్ / జూన్ 14 ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 382వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ మన రాజ్యాంగం భారతీయులందరికీ సమానమైన హక్కులు, విధులు, కల్పించిందని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు కల్పించిందని, స్వాతంత్రం వచ్చి సుమారు 80 సంవత్సరాలు గడిచిన బడుగు, బలహీన వర్గాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందాలేదని నాతిమస్య ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదివినప్పుడే అందులో పొందుపరిచిన అన్ని అంశాలు తెలుస్తాయని, ముఖ్యంగా బడుగు, బలహీన, బహుజన వర్గాల ప్రజలు రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను వినియోగించుకోకుండా నిరుపేదలుగానే ఉన్నారని, వారు చైతన్యవంతులై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు విజ్ఞానవంతులు కావాలని, విద్య, వైద్య ,రాజకీయ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, రాపోల శ్రీరాములు, గరుగుల యాకయ్య, రాపోలు వెంకటేష్, మేడే శ్రీకాంత్, గణేష్ రామకృష్ణ, మాలాద్రి, + వెంకటేశ్వర్లు, జె శ్రీనివాస్, బెక్కంశివ, జి వెంకటేశ్వర్ లుఉప్పరి అనిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఎం సమస్యలు పరిష్కారించాలంటూ మంత్రి వివేక్ కు వినతి

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 14**



గత రెండు దశాబ్దాల నుండి వైద్య రంగంలో సేవలు అందిస్తున్న తమ న్యాయమైన డిమాండ్లు, సమస్యలను పరిష్కారించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి,శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి పర్యటనకు వచ్చిన వివేక్ ను జాతీయ ఆరోగ్యమిషన్ ఉద్యోగులు,జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనదృష్టికి తీసుకవెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్యమిషన్ పరిధిలోని 78 కేడర్లలో సుమారు 17వేల మంది 20ఏళ్లుగా కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగుతున్నామని చెప్పారు.ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ,సమాన పనికి సమాన వేతనం, పెండింగ్ వేతనాలు, సర్వీస్ బెనిఫిట్స్ తదితర,డిమాండ్లు,సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదని ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను తీర్చాలని కోరారు.ఇందుకు స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం జేఏసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఎన్ హెచ్ ఎం ఫౌండర్ డాక్టర్ పుట్ట మహేందర్ రావు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు సోమరతి సంతోష్, మంచిర్యాల జిల్లా కో–ఆర్డినేటర్ దుర్గం వినోద్, జనరల్ సెక్రటరీ శ్రీపెల్లి శశికాంత్, ట్రెజరర్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ కాలేజ్ సేవలకు ప్రజల ప్రశంసలు.. 500 మందికి ఉచిత వైద్య సేవలు. కందార్ డయాబెటిస్ సహకారంతో ముందుకు..

- బోడుప్పల్‌లో ఆరోగ్య చైతన్యం.. భారీ స్పందన పొందిన మధుమేహ నిర్ధారణ శిబిరం.

**బోడుప్పల్/ జూన్ 14. ( ప్రజాతీర్పు )**



ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా బోడుప్పల్‌లోని విజన్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ సహకారంతో నిర్వహించిన ఉచిత మధుమేహ అవగాహన మరియు ఆరోగ్య నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించింది. క్షుదిరామ్ మెమోరియల్ డయాబెటిక్ కంపాస్ ట్రస్ట్ మరియు కందార్ డయాబెటిస్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 500 మందికి పైగా ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు.ఈ సందర్భంగా రక్తంలో చక్కెర స్థాయిలు ( ఆర్ బి ఎస్, హెచ్ బి ఏ 1సి ), రక్తపోటు, ఊబకాయం నిర్ధారణ, డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్, వృద్ధుల పోషకాహార అంచనా, డయాబెటిక్ డైట్ కౌన్సెలింగ్ వంటి పలు ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ప్రముఖ డయాబెటాలజిస్ట్, ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ కందార్ ప్రజలకు ఉచిత వైద్య సలహాలు అందిస్తూ మధుమేహ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు, ముందస్తు నిర్ధారణ ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించేందుకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఆరోగ్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమం ద్వారా విద్యాసంస్థలు సామాజిక బాధ్యతను చాటుకోవడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానికులు, వైద్య నిపుణులు అభినందించారు.



## మానసిక వికలాంగుల పింఛన్‌కు అండగా మెట్పల్లి మున్సిపల్ అధికారులు

.మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ప్రత్యేక చొరవ

**కోరుట్ల జూన్ 14 (ప్రజాతీర్పు)**

మెట్పల్లి పట్టణానికి చెందిన మానసిక వికలాంగులైన సంతు, సాయి అనే అన్నదమ్ములు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ హాస్టల్‌లో నివాసం ఉంటున్నారు. వీరి వికలాంగుల పింఛన్ కొనసాగింపునకు అవసరమైన లైవ్ ఆథెంటికేషన్ (వేలిముద్రల ధృవీకరణ) ప్రక్రియను పూర్తి చేయడానికి మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ప్రత్యేక చొరవ చూపారు.కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని వైస్ చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సూచనల మేరకు వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ స్పందించారు. మున్సిపల్ అధికారి రాకేష్‌తో కలిసి స్వయంగా హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ హాస్టల్‌కు వెళ్లి సంతు, సాయిల లైవ్ ఆథెంటికేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన జువ్వాడి నర్సింగ్ రావు, మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మరియు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద, నిరుపేద మరియు ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి.. ఆశ్రయం చేసి ఆదుకోండి.

**(పగడల.రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి). జూన్ 14**

గార్ల.. స్థానిక పట్టణ కేంద్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఇంటి నిర్మాణ ఆశ్రయంతో ఆదుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్థానిక పట్టణ కేంద్రం ఒకటో వార్డు ఆవాసంలో నివాసంగా జీవనం గడుపుతున్న పెంద్రాల రాజు, తనకు ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని, ఇందిరమ్మ కమిటీని, ప్రజా ప్రతినిధులను అధికారులను కుటుంబ పరంగా ఆర్తితో వేడుకుంటున్నారు. “రికార్డితే గాని డొక్కాడని”నిరుపేదలుగా జీవనం సాగిస్తున్న తమకు, గూడులో నివసించేందుకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని శరణు గోరుతున్నారు.



## అయ్యగారి చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు.. నిర్మాణ పనుల్లో రాజీ పడకూడదు

**మంథని, జూన్ 14 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు సుందరీకరణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం పరిశీలించారు. చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అయ్యగారి చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని, పనుల్లో ఎటువంటి జాప్యం ఉండకూడదని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అవసరమైతే రాత్రి, పగలు శ్రమించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ పనులు త్వరగా పూర్తయితే పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందడంతో పాటు పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## జాతీయ అంబేడ్కర్ అవార్డు గ్రహీతను సన్మానించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 14:**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు, సామాజిక ఉద్యమకారులు, పాత్రికేయుడు సుంచు మల్లేశం ఇటీవల డాక్టర్ బి..ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపెల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సుంచు మల్లేశం ను ఘనంగా సన్మానించి, హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగు చందర్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి రాజన్న, పార్టీ నాయకులు ఎర్రం సంజీవ్, సుద్దాల రమేష్, మెరుగు సతీష్ గౌడ్, ధర్మారం మండల శాఖ అధ్యక్షుడు కాల్వ రమేష్, నెరువట్ల నరేష్ బాబు, సంకరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 14**



సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ సందర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సింగరేణి సి ఎం డి బుద్ధ ప్రకాష్ జ్యోతి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డి.సి.పి. ఎ.భాస్కర్, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, సింగరేణి కార్మిక సంఘం ప్రతినిధి జనక్ ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఓపెన్ కాస్ట్ మైన్ సందర్శనలో భాగంగా రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, బొగ్గు నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్మికులు శ్రమ, చెమట తో బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థను అభివృద్ధి చేయడమే కాకుండా దేశానికి వెలుగులు అందిస్తున్నారని, వారి ఆత్మ గౌరవం కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వీటిని అపహాస్యం చేస్తూ కొంత మంది అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అని, ఇందులో ప్రతి అంశం పారదర్శకంగా జరుగుతుందని, సింగరేణి సంస్థ తెలంగాణ ఆస్తి అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి రావాలని తెలిపారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో నవీకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి పిల్లల విద్యకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని, సింగరేణి కార్మికుల పిల్లలకు యు.పి.ఎస్.సి. పరీక్షలు, ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమం దిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, సంబంధిత శాఖల అధికారులు, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

- ప్రజలకు చేరువగా పోలీస్ సేవలు -- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 14**

జిల్లాలో ప్రతిపాదిత నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించి ఎంపిక చేసిన స్థలాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పెద్దకల్వలలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధిలో మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో, అలాగే బంధంపల్లి గ్రామంలో ప్రతిపాదిత రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ స్థలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు మరింత సమర్థవంతమైన భద్రతా సేవలు అందించేందుకు కొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక, మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రంలోపు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి భూక్యా వెంకన్న

**నర్సంపేట, జూన్ 14 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికు మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు కోరు తున్నారు. రాజకీయాల్లో అనేక మంది పార్టీలు మారినప్పటికీ, దొంతి మాధవరెడ్డి మాత్రం తాను నమ్మిన పార్టీ జెండాను విడవకుండా పార్టీకి విధేయతతో కొనసాగుతున్న నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొం టున్నారు. పేదల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన పేరు సంపాదించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఆయన సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. "పట్టిన జెండా విడువని నాయకుడు -- పేదల కష్టాల పెన్నిధి దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి" అని ప్రజలు, అభిమానులు కోరుకుంటున్నారు.

### నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

## రాజీ మార్గమే రాజ మార్గం

- ఈ నెల 20 న రెండవ జాతీయ లోక్ అదాలత్
- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం
- కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల విజ్ఞప్తి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 14(ప్రజాతీర్పు ):**



చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతోపరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఈ నెల 20నజరిగే..రెండవ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకో వచ్చన్నారు.అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

## అన్నాడీఎంకేను వీడిన నటి గౌతమి

అసెంబ్లీ ఎన్నికల్లో అపజయం తర్వాత అన్నాడీఎంకే పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. పలువురు నాయకులు వరుసబెట్టి పార్టీని వీడుతున్నారు. తాజాగా ప్రముఖ నటి గౌతమి ఆ పార్టీని వీడారు. బరువైన హృదయంతో పార్టీ నుంచి బయటకు వస్తున్నట్టు ఆదివారం ప్రకటించారు. పార్టీ డిప్యూటీ ప్రచార కార్యదర్శి హోదాలో ఉన్న ఆమె, పార్టీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ పళనిస్వామికి రాజీనామా లేఖను పంపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తన సామాజిక సేవను కొనసాగించేందుకు గాను..పార్టీ నుంచి బయటకు వస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు.




## 'బాయిబాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లాలో ఈనెల 17, 19 తేదీల్లో కవిత పర్యటన
- టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి సలేంద్ర కొమరయ్య యాదవ్

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 14**

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బాయిబాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 17, 19 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. సింగరేణి కార్మికులతో మమేకమయ్యేందుకు భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల ప్రాంతాలను సందర్శించి కార్మికులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈనెల 17న గోదావరిఖనిలో పర్యటించనున్న కవిత, అనంతరం 18న కరీంనగర్‌లో కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. తిరిగి 19న మంథని, పెద్దపల్లి, ధూళికట్ట తదితర ప్రాంతాల్లో పర్యటిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలో జెండా పండుగలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ ప్రకటించిన 'పాంచజన్యం'లోని పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర పరిశీలకులు పడాల మనోజ్‌గౌడ్, హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎల్. వెంకట్, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం భూమేష్, నాయకులు బొంకూరి సుభాష్, కల్వల తిరుపతి, సీహెచ్ హనుమాండ్లు, వి. వంశీ, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సారీ ఫంక్షన్ కు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**నల్లబెల్లి, జూన్ 14 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీ.శే.అనంతుల సదయ్య గౌడ్ మనుమరాలు స్రవంతి -కిషోర్ గౌడ్ ల పుత్రిక ఆద్య శ్రీ గౌడ్ సారీ ఫంక్షన్ ఆదివారం జరిగింది.ఈ శుభ కార్యానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారి ఆద్య శ్రీ గౌడ్ ను దీవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతుల కనుక సమ్మాలు గౌడ్,అనంతుల శ్రీనివాస్ గౌడ్,పబ్బు చంద్రశేఖర్ గౌడ్, అనంతుల విజయ్ కుమార్ గౌడ్,అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్,డా.అజయ్ కుమార్ గౌడ్,శ్రీ ధర్ గౌడ్,పెరుమాండ్ల రాజు గౌడ్,పంజాల రవి గౌడ్ తది తరులు పాల్గొన్నారు.




## మిషన్ భగీరథ నీరు రాక అవస్థలు పడుతున్న గ్రామస్థులు.

### చోద్యం చూస్తున్న అధికారులు..

**చెన్నారావుపేట, జూన్ 14 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

చెన్నరావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామస్థులు తండా వాసులు ఇబ్బందులకు గురి అయిన సంఘటన గ్రామంలో నెలకొంది.. గ్రామంలో పైపు లైన్ డ్యామేజ్ కావడం వలన నీరు రావడం లేదని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు సిబ్బందిని పంపించారు..అనంతరం వారు పైపు లీకేజిని గుర్తించి మరమ్మత్తు చేయగా త్రాగు నీరు వస్తుందని ఎదురు చూస్తున్న గ్రామస్థులకు నిరాశే ఎదురయ్యింది.. నీరు రావడం లేదని గమనించిన సర్పంచ్ స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లి చూడగా మిషన్ భగీరథ సిబ్బంది ఇనుప వాచర్ పెట్టి గ్రామానికి నీటి సరఫరా పూర్తిగా నిలిపివేశారని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆవేదన వ్యక్తం చేసారు..మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం మిషన్ భగీరత సిబ్బంది అలసత్వం వలన మూడు రోజులు నీరు రాక గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యారని గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఈ రోజు ఉదయం గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు.



## సుమారు 60 లక్షల సీసీ రోడ్డు మరియు డ్రైనేజి నిర్మాణాల ప్రొసీడింగ్ కాపీలు అందచేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు గడ్డిగారి విట్టల్ రెడ్డి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 14**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పలు గ్రామాల లోని సీసీ మరియు డ్రైనేజీల నిర్మాణ కోసం సుమారు 60 లక్షల పైన నిధులు మంజూరు కాపీని ఈరోజు కుబీర్ మండల నాయకులకు అందజేయడం జరిగింది.నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి,మరియు ముధోల్ మాజీ శాసనసభ్యులు గా గారి విఠల్ రెడ్డికీ కుబీర్ మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెలు కళ్యాణ్,కుబీర్ సర్పంచ్ సాయినాథ్,మొల సర్పంచ్ శ్రీధర్, సప్లీ సర్పంచ్ సాయి,సోనారి సర్పంచ్ నరసింహ,మాజీ సర్పంచ్ విజయ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ సీనియర్ నాయకులు బెల్యాల గంగయ్య, మిలింద్,బోడిగం సాయి, యోగేష్ మరియు తదితరులు ఉన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతిభ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయి

- సాయి వైష్ణవి సైనిక్ అకాడమీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి

**( అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 14**




సూర్యాపేట పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతిభ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని శ్రీ సాయి వైష్ణవి సైనిక్ అకాడమీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి అన్నారు. ఆదివారం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో గల ట్రిపుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మూడు నుంచి ఆరు తరగతి విద్యను అభ్యసించే చిన్నారులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రస్తుతం కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్ ఫోన్ లకు పరిమితం చేయకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నతనం నుంచే చదువు పట్ల ఏకాగ్రత, శ్రద్ధ వహించాలని, క్రమశిక్షణతో నేర్చుకునే పిల్లలు విద్యా పట్ల ఆసక్తి పెంచుకుంటారని, తద్వారా లక్ష్యాన్ని ఏర్పరుచుకుంటారని పేర్కొన్నారు. ప్రతిభ పరీక్షలో ప్రథమ బహుమతిని అందు కున్న ఎస్, వీక్షిత్ కు రూ. 10 వేలు, ద్వితీయ బహుమతి ఎం, మౌర్య కు రూ. 5 వేలు, తృతీయ బహుమతి వి, మోక్షిత్ రూ. 3 వేలను అందజేశారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఎఎస్ఐ జానకీ రాములు, ఉపాధ్యాయులు సునీల్ రెడ్డి, ఆర్ కె, ప్రతిభ పాఠశాల ప్రిన్సిపాల్ జి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమం వికలాంగుల పాత్ర ఆత్మ గౌరవం ఆత్మీయ సమ్మేళనంలో -డాక్టర్ కాచం సత్యనారాయణ

- కేకే కమిటీలో వికలాంగ ఉద్యమకాలను చేర్చుకోవాలి
- టివియువి నాయకుడు మొక్క ఉపేందర్

**( మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూన్,14:**

కేకే కమిటీ వికలాంగుల ఉద్యమకారులను గుర్తించి, కమిటీలోకి తీసుకోవాలి. చైతన్యపురిలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన? తెలంగాణ ఉద్యమం వికలాంగుల పాత్ర ఆత్మ గౌరవం ఆత్మీయ సమ్మేళనం డాక్టర్ కాచం సత్యనారాయణ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నేత మోతే శోభన్ బాబు హాజరయ్యారు. వీరి ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వందమంది వికలాంగులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక సభ్యులు మొక్క ఉపేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన వికలాంగులను చేర్చుకోవాలని ఉద్యమకారులను కేకే కమిటీలు వెంటనే చేర్చుకోవాలని ఈ సందర్భంగా



కోరారు. చైతన్యపురిలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ వికలాంగుల ఉద్యమకారులతో జరిపిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వికలాంగ ఉద్యమకారులు మొక్క ఉపేందర్ తో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, విశ్వ విద్యాలయాల వికలాంగుల ఫోరం అధ్యక్షులు డా.నరికంటి అశోక్, ఆంజనేయులు గౌడ్, వంశరాజు రామచంద్ర, గుర్రం రమేష్, బండి శ్రీనివాసరావు, క్రుషీద్ మియా, వీహెచ్పీఎస్ అందె రాంబాబు,పిల్లి అంజయ్య, కురుమయ్య యాదవ్, మోరిగాడి నరసింహ్మ, కే రాజ్యలక్ష్మి, దనమ్మ,పి శతకోటి తచచదితరులు పాల్గొని, తెలంగాణ ఉద్యవచమకారులి సంక్షేమ సంఘం చైర్మన్ కాచం సత్యహనారాయణకు, కాంగ్రెస్ సీనియర్ నేత మోతే శోభన్ లకు ధన్యవాదాలు తెలిపారు.



## ఎం ఎల్ ఆర్ గ్రూప్ ఆఫ్ కళాశాల అధ్యాపకులు మర్రి అరుంధతి లక్ష్మణ్ రెడ్డి 60 వ వివాహ వార్షికోత్సవ వేడుక

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి) జున్ 14**

ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తల్లితండ్రులు మర్రి అరుంధతి లక్ష్మణ్ రెడ్డి గార్ల 60 వ వివాహ వార్షికోత్సవ వేడుక మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని మునీరాబాద్ వద్ద గల ఒనవా ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర రాష్ట్ర శాసన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గౌడ్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శాంబీపూర్ రాజు , కుటుంబ సభ్యులు మర్రి మమత రాజశేఖర్ రెడ్డి , ఆదిత్య రెడ్డి, అనుశ్రేయా రెడ్డి, మర్రి ధీ రే న్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, పారశురాం రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు,ఎం ఎల్ ఆర్ గ్రూప్ ఆఫ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టును పరామర్శించిన బిఆర్ఎస్ కౌన్సిలర్స్ బృందం

**నర్సంపేట జూన్ 14 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్ పాలంచ సత్యనారాయణపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్) పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ స్థానిక నేతలు వారి స్వగృహంలో పరామర్శించినారు దాడి మీద స్పందిస్తూ జర్నలిస్టులపై ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు రక్షణ కల్పించి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో లికౌన్సిలర్స్ శివరాత్రి స్వామి, బానోతు నవీన్ నాయక్, మండల శ్రీదేవి శ్రీనివాస్, రాయిడి కీర్తిదుష్యంత్ రెడ్డి, దొమ్మటి రమ్య సంతోష్, స్థానిక నాయకులు బీరం నాగిరెడ్డి, పైసా ప్రవీణ్, గోనెల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కలిసి జన్మదిన ఆశీర్వాదాలు తీసుకున్న వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్, జూన్, 14 (ప్రజాతీర్పు)**



గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినశీ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వా దాలు తీసుకున్న వంటేరు ప్రతాప్ రెడ్డి, వారి వెంట ప్రతాప్ రెడ్డి తనయుడు యువ నేత వంటేరు విజయవర్ధన్ రెడ్డి ఉన్నారు.. గజ్వేల్ లోని సీఎం క్యాంప్ ఆఫీస్ లో వంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగానిర్వహించారు. గజ్వేల్ లోని పపలచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, బి ఆర్ఎస్ నాయకులు, పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఈదురుగాలుల బీభత్సం

**కూలిన ఇళ్ల పైకప్పులు.. లేచిపోయిన హోటళ్ల రేకులు**

**మంథని, జూన్ 14 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వీచిన భారీ ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. బలమైన గాలుల ప్రభావంతో పట్టణంలోని పలుచోట్ల ఇళ్లపై కప్పులు దెబ్బతినగా, హోటళ్లపై అమర్చిన రేకులు గాలికి లేచి కిందపడ్డాయి. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అలాగే మండలంలోని ఏక్లాస్‌పూర్ గ్రామంలో బూడిద శంకరమ్మకు చెందిన ఇంటి పైకప్పు ఈదురుగాలుల ధాటికి పూర్తిగా కూలిపోయింది. ఘటన సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసం కావడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. తాము పేద కుటుంబానికి చెందిన వారమని, ఈ ప్రకృతి విపత్తుతో తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బూడిద శంకరమ్మ కోరింది. ఈదురుగాలుల కారణంగా ప్రాంతంలో ఆస్తి నష్టం సంభవించగా, నష్టంపై అధికారులు సమగ్ర అంచనా వేయాలని స్థానికులు కోరుతున్నారు.



## డా॥బోడ అనిల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా టి ఆర్ ఎస్ జెండానుఆవిష్కరణ

**నర్సంపేట జూన్ 14 ప్రజా తీర్పు**

ఖానాపురం మండలం టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట బాధ్యులు డా॥ బోడ అనిల్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో మండలం నుండి అధిక స్థానాలు గెలిచి కవితమ్మ కి కానుకగా ఇద్దామని అలాగే టిఆర్ఎస్ పార్టీ అజెండా అయినటువంటి ఐదు పాంచజన్యం ఫ్రీ విద్య, ఫ్రీ వైద్యం, ఉపాధి, వ్యవసాయం రైతే రాజు, సామాజిక తెలంగాణ గురించి గ్రామస్థాయిలో క్లుప్తంగా అర్థమయ్యే విధంగా ప్రతి కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. జై టిఆర్ఎస్ జై కవితమ్మ జై అనిల్ అన్న జై నర్సంపేట జై తెలంగాణ.



## భారతీయ జనతా పార్టీ ఆకుల తండా బూత్ అధ్యక్షులు కేశ బోయిన నరేష్ అన్న బిశ్రీ కేశబోయిన సాంబరాజు ఇటీవల వడదెబ్బతో పరమపదించడం జరిగింది.

**నర్సంపేట జూన్ 14 ప్రజా తీర్పు**

ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బిడాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బి పరామర్శించారు. సాంబరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో పార్టీ కుటుంబం ఎల్లప్పుడూ నరేష్ కి మరియు వారి కుటుంబానికి అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, చెన్నరావుపేట మండల ప్రధాన కార్యదర్శి కిసరి సాంబరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## 121 సార్లు రక్తదానం, ఘనంగా సన్మానం

**లింగాల రవికుమార్ రక్తదానం అభినందనీయం.**

**హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి , జూన్ 14, (ప్రజాతీర్పు):**



అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా దిశ లా ఫర్మ్ ఆధ్వర్యంలో రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఫేమస్ ఉడిపి టిఫిన్స్ అధినేత లింగాల రవికుమార్‌ను, ఆయన సతీమణి వడ్డే శాంతి మహేశ్వరిని హైకోర్టు ప్రముఖ న్యాయవాది నాగేశ్వర్ రావు పూజారి సత్కరించి అభినందించారు. ఇప్పటి వరకు 121 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రక్తదాత రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమే అన్నారు. తాను ప్రతీ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తానని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల నీరసం వస్తుందని కొందరు అపోహపడతారని, అలాంటిది ఏమీ ఉండదని వెల్లడించారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతల దినోత్సవం సందర్భంగా లభించిన ఈ గుర్తింపు తమకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా రక్తదాన సేవలను కొనసాగిస్తామని దంపతులు రవికుమార్, శాంతి మహేశ్వరి తెలియజేశారు.

# రాహుల్‌తో బీజేపీకే లబ్ధి.. ‘ఇండియా’పార్టీల్లో అంతర్మథనం

- కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలతో ఇప్పటికే దూరమైన డీఎంకే, ఆప్
- రాహుల్ వైఖరితో పార్టీల్లో విసుగు



కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పాటైన ప్రతిపక్ష ఇండియా కూటమి బీటలు వారుతున్నది. కాంగ్రెస్ వైఖరితో మిత్రపక్షాల్లో అంతర్మథనం మొదలైంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వైఖరి బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉన్నదని కూటమి పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ ‘వెన్నుపోటు’ రాజకీయాలతో ఇప్పటికే కూటమికి డీఎంకే, ఆప్ దూరమయ్యాయి. తాజాగా రాహుల్ చేసిన ‘హగ్’ వ్యాఖ్యలపై సీపీఎం ఫైర్ అయింది. కేరళలో రాజకీయ వైరుధ్యం కారణంగా ఆ రాష్ట్ర మాజీ సీఎం విజయన్‌ను ఆలింగనం చేసుకోలేనన్న రాహుల్ వ్యాఖ్యలపై ఆ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాహుల్ వైఖరి కూటమి ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నదని విజయన్ మండిపడ్డారు. ‘ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఫొటోలు ఇంటర్నెట్ అంతటా ఉన్నాయి. ఆయన ఎవర్ని ఆలింగనం చేసుకుంటారన్న దానిపై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి అభ్యంతరం లేదు. ఆ వ్యాఖ్యల వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశమే ముఖ్యం. ఇండియా కూటమి పట్ల ఆయన వైఖరిని ఇవి ప్రతిబింబిస్తున్నాయి’ అని పేర్కొన్నారు.

### మీ హగ్స్ మీ దగ్గరే పెట్టుకోండి..

రాహుల్ వ్యాఖ్యలపై సీపీఎం ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ ఎంఏ బేబీ మాట్లాడుతూ.. విజయన్‌ను ఆలింగనం చేసుకోవాలని రాహుల్‌ను ఎవరూ కోరలేదని, అయితే విజయన్‌ను అరెస్ట్ చేయాలన్న డిమాండ్‌ను ఆయన మానుకోవాలన్నారు. ‘కమ్యూనిస్టులకు హగ్స్ అవసరం లేదు. మాకు నిజాయితీ రాజకీయాలు అవసరం. రాహుల్‌గాంధీ.. మీ హగ్స్ మీ దగ్గరే పెట్టుకోండి. అయితే ప్రతిపక్ష నేతగా, విజయన్ లాంటి విపక్ష నేతలను గౌరవించండి’ సీనియర్ నాయకురాలు బృందా కారత్ హితవు పలికారు.

### డీఎంకే, ఆప్ దూరం..

కాంగ్రెస్ వైఖరి నచ్చకే ఇండియా కూటమికి డీఎంకే, ఆప్ దూరమయ్యాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం, డీఎంకేతో దశాబ్దాల బంధాన్ని తెగదెంపులు చేసుకొని విజయ్ నేతృత్వంలోని టీవీకేతో కాంగ్రెస్ చేతులు కలిపింది. కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని, ఇక భవిష్యత్తులో ఆ పార్టీతో చేతులు కలిపే ప్రసక్తే లేదని డీఎంకే తేల్చిచెప్పింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి భేటీకి కూడా డీఎంకే హాజరు కాలేదు. కాంగ్రెస్ వైఖరి నచ్చక ఆప్ కూడా ఇండియా కూటమికి ఇంతకుముందే గుడ్‌బై చెప్పింది. ఢిల్లీ భేటీకి ఆ పార్టీ కూడా హాజరుకాలేదు.

### సమాజ్‌వాదీకి భంగపాటు తప్పదా?

కాంగ్రెస్‌తో జట్టుకడితే ఓటమి తప్పదనే వాదన బలపడుతున్నది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యూపీలో సమాజ్‌వాదీ పార్టీకి కాంగ్రెస్‌తో ముప్పు పొంచి ఉన్నదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సీట్ల కేటాయింపు సమయంలో చిచ్చు రేపడం, కేటాయించిన సీట్లలో 15-20 శాతం సీట్లలో కూడా గెలవలేకపోవడంతో కాంగ్రెస్ వల్ల కూటమి బలహీనపడి ఓటమిపాలు అయ్యే అవకాశం ఉన్నదని చెబుతున్నారు. బీహార్‌లో చేసినట్టుగా స్థానిక, రాష్ట్ర అంశాల నుంచి దృష్టిని మరల్చి, జాతీయ అంశాలను ఎన్నికల ప్రచారాంశాలుగా తెర మీదకు తెచ్చి విజయావకాశాలను కాంగ్రెస్ దెబ్బతీసే అవకాశం ఉందని చెబుతున్నారు. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో వ్యవహరించినట్టుగా, గోల్డ్ స్మగ్లింగ్ కేసులో విజయన్‌తో వ్యవహరించినట్టుగా కాంగ్రెస్ బీజేపీ వ్యతిరేక శక్తులను బలహీనపరిచి అంతిమంగా కమలం పార్టీకే లబ్ధి చేకూరుస్తుందని పేర్కొంటున్నారు.





## ఏ ఎస్ ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్. 29 వ సారి రక్తదానం

**నర్సంపేట జూన్ 14 ప్రజా తీర్పు**

అనంతరం రాజశేఖర్మా. ట్లాడుతూ,వేసవి కాలంలో రక్త నిల్వలు. తగ్గుతున్న క్రమంలో యువత రక్తదానం లో ముందుండాలన్నారు మీరు చేసిన రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరికి ప్రాణాధాతలు గా నిలుస్తారన్నారు. సంస్థ కార్యదర్శి తంగెళ్ల రవికాంత్,వానరాసీ శ్రీనివాస్ లు రక్తదానం చేశారు. కార్యక్రమం లో డాక్టర్ ప్రియాంక ,కన్స్యూమర్ ఫోరం జిల్లాలి అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్,స్వయం కృషి స్వచ్ఛంద లిసంస్థ నిర్వాహకుడు బెజ్జంకి లిప్రభాకర్, ఆజాద్ యూత్ క్లబ్ బాధ్యులు అబోతు. రాజు, పాక ప్రవీణ్, వెంకటాచారి, బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ శ్రీనివాస్,లి లిటెక్నీషియన్ వీరన్న,శోభా పాల్గొన్నారు

# కేవలం రూ.2000 పొదుపు చేస్తే చేతికి రూ.1.2 కోట్లు.. కోటీశ్వరున్ని చేసే ప్లాన్..!

ఇప్పుడు మనం మరో విధానం గురించి తెలుసుకుందాం. మీరు అదే నెలసరి పొదుపు అయిన రూ.2000ను సిప్ ద్వారా స్టాక్ మార్కెట్‌తో ముడిపడి ఉన్న ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. ఇక్కడ రాబడులకు.. తరచుగా ఒక సామాన్యుడు తన సంపాదన నుండి చిన్న మొత్తంలో పొదుపు చేయాలని ఆలోచించినప్పుడు అతని మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏంటంటే ఎటువంటి భయం లేకుండా భారీ లాభాలు పొందడానికి ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెట్టాలి? అనేది. కొత్త పెట్టుబడిదారుల ముందు ఎల్లప్పుడూ రెండు మార్గాలు ఉంటాయి. మొదటి మార్గం ప్రభుత్వం విశ్వసించే సురక్షితమైన మార్గం. అంటే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (ప్రాఫీ). రెండవ మార్గం కొంచెం రిస్క్‌తో కూడుకున్నది. కానీ మ్యూచువల్ ఫండ్ సిప్ (సిప్) దీర్ఘకాలంలో భారీ రాబడులను ఇస్తుంది. రెండు ఎంపికలకూ వాటి వాటి ప్రయోజనాలు ఉన్నాయి. కానీ ప్రతి నెలా కేవలం రూ.2000 ఆదా చేయడం రాబోయే 30 ఏళ్లలో మీ భవిష్యత్తును పూర్తిగా ఎలా మార్చేస్తుందో మీకు తెలుసా? దీని వెనుక ఉన్న పూర్తి గణితాన్ని వివరంగా అర్థం చేసుకుందాం..



### 1. పీపీఎఫ్:

మీరు ఎలాంటి చింతలు లేకుండా రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోవాలనుకునే వారైతే మీకు పీపీఎఫ్ అత్యంత ప్రయోజనకరమైన ఎంపిక. దీనిపై ప్రభుత్వం హామీ ఇస్తుంది. ప్రస్తుతం ఇది సుమారు 7.1% వార్షిక వడ్డీని అందిస్తోంది. మీరు ప్రతి నెలా పీపీఎఫ్‌లో రూ.2000 చిన్న మొత్తాన్ని జమ చేస్తున్నారని అనుకుందాం. ఈ విధంగా 30 సంవత్సరాలలో మీ జేబు నుండి మొత్తం రూ.7.2 లక్షల పెట్టుబడి ఉంటుంది. 7.1% వార్షిక వడ్డీ రేటుతో 30 సంవత్సరాల తర్వాత ఈ పథకం మెచ్యూర్ అయినప్పుడు, మీ వద్ద సుమారుగా రూ.24 లక్షల నుండి రూ.25 లక్షల వరకు నిధి ఉంటుంది. దీని అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే ఈ మొత్తంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. మీ డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

### మ్యూచువల్ ఫండ్

ఇప్పుడు మనం మరో విధానం గురించి తెలుసుకుందాం. మీరు అదే నెలసరి పొదుపు అయిన రూ.2000ను సిప్ ద్వారా స్టాక్ మార్కెట్‌తో ముడిపడి ఉన్న ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. ఇక్కడ రాబడులకు ఖచ్చితమైన హామీ ఏమీ ఉండదు. కానీ దీర్ఘకాలంలో మార్కెట్ ఎప్పుడూ నిరాశపరచలేదు. మీ సిప్‌పై మీకు సగటున 12% రాబడి వచ్చినా కూడా 30 సంవత్సరాల తర్వాత మీ అదే రూ.7.2 లక్షల పెట్టుబడి సుమారు రూ.62 లక్షలకు పెరుగుతుంది. అదే ఆర్థిక వ్యవస్థ బాగా ఉండి మీ ఫండ్ 15% వార్షిక రాబడిని ఇచ్చి ఉంటే ఈ సంఖ్య రూ.1.2 కోట్ల అద్భుత స్థాయిని దాటగలదు. అంటే నెలకు అదే రూ.2000 పెట్టుబడితో రాబడిలో భారీ వ్యత్యాసం ఉంటుంది. మొదటి 5 లేదా 10 సంవత్సరాలలో పీపీఎఫ్, సిప్ ఫండ్ల మధ్య పెద్ద తేడా ఉండదు. ప్రారంభంలో రెండూ తాబేలులాగా నెమ్మదిగా సాగుతాయి. కానీ కాంపౌండింగ్ అసలైన మ్యాజిక్ చివరి 10 సంవత్సరాలలో కనిపిస్తుంది. అప్పటికి మీరు పోగుచేసిన ఫండ్ చాలా పెద్దదిగా మారి, దానిపై రాబడులు రాకెట్‌లా దూసుకుపోతాయి.

### రిస్క్ మార్జిన్

సిప్‌లో రూ.1.2 కోట్ల నిధిని చూడగానే కళ్లు చెదిరేలా అనిపించినప్పటికీ, సిప్‌లు మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయని అర్థం చేసుకోవడం ముఖ్యం. దేశంలో లేదా ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడితే, మీ ఫండ్ కొంతకాలం పాటు విలువ కోల్పోవచ్చు. దీనికి విరుద్ధంగా పీపీఎఫ్‌లో మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. అక్కడ మీ డబ్బు బండరాయిలా సురక్షితంగా ఉంటుంది.




## జూన్ 2026లో అత్యధిక ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఇస్తున్న బ్యాంకులు ఇవే..!

ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టే ముందు, మీకు అవసరమైన నగదు గురించి స్పష్టంగా తెలుసుకోండి. ఎందుకంటే, తర్వాత గడువుకు ముందే డబ్బు ఉపసంహరించుకుంటే, రాబడి తగ్గే అవకాశం ఉంది. చిన్న ఫైనాన్స్ బ్యాంకులు అందించే ఖీణ వడ్డీ రేట్ల పన్ను ప్రభావాలను సీనియర్ సిటిజన్లందరూ.. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్న తరుణంలో సీనియర్ సిటిజన్లు తమ జీవితకాల పొదుపు మొత్తానికి సురక్షితమైన, స్థిరమైన రాబడిని ఇచ్చే పెట్టుబడి మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా కచ్చితమైన ఆదాయాన్ని అందించేందుకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఖీఅఇవస ఐవజూశీంఱం -- ఖీఐ) ఎల్లప్పుడూ ఉత్తమ సాధనంగా నిలుస్తాయి. ప్రస్తుతం జూన్ 2026లో దేశంలోని పలు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు (రాఖీదీం) సీనియర్ సిటిజన్ల కోసం అద్భుతమైన వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఇందులో కొన్ని బ్యాంకులు గరిష్టంగా 8.30% వరకు వడ్డీని అందిస్తూ మార్కెట్లో ముందంజలో ఉన్నాయి.

### టాప్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల వడ్డీ రేట్లు (జూన్ 2026 నాటికి):

దేశంలోని ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు (సూఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వంటివి) వివిధ కాలపరిమితులపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. గరిష్టంగా 8.30% వరకు వడ్డీ రేటును అందిస్తూ సీనియర్ సిటిజన్ల రిటైర్మెంట్ ఫండ్స్ పై మంచి ఆదాయాన్ని సమకూరుస్తున్నాయి.

### సూపర్ సీనియర్ సిటిజన్లకు అదనపు ప్రయోజనం:

60 ఏళ్లు దాటిన వారికి సాధారణ పౌరుల కంటే 0.50% వరకు అదనపు వడ్డీ లభిస్తుంది. అయితే 80 ఏళ్లు పైబడిన 'సూపర్ సీనియర్ సిటిజన్లకు' మరికొన్ని బ్యాంకులు ప్రత్యేక ప్రయోజనాలను కల్పిస్తున్నాయి. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌బీఎల్ (=దీూ) బ్యాంక్ వంటి సంస్థలు సాధారణ రేట్ల కంటే ఏకంగా 0.75% వరకు అదనపు వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ూచీదీ) సూపర్ సీనియర్ సిటిజన్లకు గరిష్టంగా 0.80% జూ.ఖ. వరకు అదనపు వడ్డీ ప్రయోజనాన్ని అందిస్తోందని పైసా బజార్ పేర్కొంది. ఈ డిపాజిట్లు చేసేవారు పలు గుర్తింపు పత్రాలను అందించాల్సి ఉంటుంది.




## వచ్చే వారం బ్యాంకులకు రెండ్రోజుల పాటు సెలవులు.. ఏ రోజుల్లో మూసి ఉంటాయంటే?

బ్యాంక్ ఖాతాదారులకు ఇదో బిగ్ అలర్ట్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే వచ్చే వారం అనగా జూన్ 15 నుండి జూన్ 21 మధ్య దేశవ్యాప్తంగా ఉన్న కొన్ని ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు రెండు రోజుల పాటు మూతబడనున్నాయి. ఈ నెల మొత్తంలో 5 రోజుల పాటు బ్యాంక్‌లు క్లోజ్ అవ్వనున్నాయి. అసలు బ్యాంకులు ఎందుకు క్లోజ్ అవుతాయి. ఏ లేదీల్లో బ్యాంక్‌లకు సెలవులు ఉన్నాయో తెలుసుకుందాం పదండి. బ్యాంక్ ఖాతాదారులకు ఇదో బిగ్ అలర్ట్.. ఎందుకంటే వచ్చే వారంలో రెండ్రోజుల పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్‌లు మూతబడనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) సెలవుల జాబితా ప్రకారం.. జాతీయ, ప్రాంతీయ, మతపరమైన పండుగలతో పాటు రెండో శనివారం, నాల్గో శనివారం, అన్ని ఆదివారాలను కలుపుకుని ఈ నెలలో మొత్తం 11 రోజులు బ్యాంకులు పనిచేయవు. కొన్ని సెలవులు కేవలం కొన్ని రాష్ట్రాలు లేదా ప్రాంతాలకే పరిమితం కాగా, జాతీయ సెలవు దినాల్లో మాత్రం దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులు మూసి ఉంటాయి. సాదీ×, ఎణఖీజ వంటి బ్యాంకులకు వెళ్లే వినియోగదారులు ఆయా తేదీలను చూసుకుని ప్లాన్ చేసుకోవడం మంచిది.

జూన్ 15: యంగ్ మిజో అసోసియేషన్' (హీూ) స్థాపక దినోత్సవం సందర్భంగా ఐజ్వాల్ లో.. అలాగే 'రాజా సంక్రాంతి' సందర్భంగా భువనేశ్వర్ లో బ్యాంకులు మూతబడనున్నాయి. జూన్ 21: ఆదివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు క్లోజ్ అవుతాయి జూన్ 25: మొహర్రం సందర్భంగా విజయవాడ లో బ్యాంకులు మూసి ఉంటాయి. జూన్ 26: మొహర్రం సందర్భంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, కాన్పూర్, లక్నో, నాగ్‌పూర్, పాట్నా, రాయ్‌పూర్, రాంచీ, శ్రీనగర్, భోపాల్, బేలాపూర్, అగర్తలా, ఐజ్వాల్, జమ్మూలలో బ్యాంకులు పనిచేయవు. జూన్ 29: సంత్ గురు కబీర్ జయంతి సందర్భంగా షిమ్లాలో బ్యాంకులకు సెలవు ప్రకటించబడి. జూన్ 30: 'రెమ్నా ని' అనే ప్రాంతీయ పండుగ సందర్భంగా ఐజ్వాల్ లో బ్యాంకులు మూసి ఉంటాయి. బ్యాంకులు మూసి ఉన్నా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి సేవలు

### పట్టీలు,గొలుసులు నల్లగా మారాయా? ఇలా క్షణాల్లో కత్తగా మార్చండి

బ్యాంక్ బ్రాంచ్‌లు మూసి ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆర్బీఐ పేర్కొంది. డబ్బులు పంపడానికి లేదా స్వీకరించడానికి గూగుల్ పే, ఫోన్ పే లేదా బ్యాంక్ మొబైల్ యాప్స్ 24 గంటలూ పనిచేస్తాయని పేర్కొంది. అలాగే క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, ూవీ కార్డ్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపింది. అకౌంట్ మెయింటెనెన్స్, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ సెటప్ చేయడం, లాకర్ కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది.

## పాన్ కార్డు ఉన్నవారికి కొత్త రూల్స్..

పాన్ కార్డు ఉన్నవారికి కేంద్రం కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఇక నుంచి కొన్ని లావాదేవీలకు పాన్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది.

### ఈ లావాదావీలకు పాన్ తప్పనిసరి

మీ పాన్ కార్డు ఆధారంగా ఐటీ శాఖ మీపై నిఘా ఉంచుతుంది. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ పాన్ నిబంధనల్లో మార్పులు చేసింది. కొన్ని లావాదేవీలకు దీనిని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.20 లక్షలపైబడి ఆస్తి కొనుగోలు, అమ్మకాలకు పాన్ తప్పనిసరిగా అందించాలి. ఇక రూ.2 లక్షలకుపైబడి విలువైన ఆస్తులు లేదా సేవలను కొనుగోలు చేసేందుకు పాన్ తప్పనిసరి చేశారు. అలాగే రూ.లక్ష కంటే ఎక్కువ విలువైన షేర్ల అమ్మకం, కొనుగోలుకు పాన్ అందించాలి. అలాగే రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన కారు లేదా బైక్ కొనుగోలుకు పాన్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. ఇక డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేయడానికి కూడా అవసరం.

## వడ్డీరేట్లను పెంచిన బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ని సవరించిన కెనరా, బీవోబీ



పరపతి సమీక్షలో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ పలు బ్యాంకులు వడ్డీరేట్లను పెంచుతున్నాయి. ఇప్పటికే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ల(ఎంసీఎల్ఆర్)ని సవరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ జాబితాలోకి తాజాగా మరో రెండు బ్యాంక్‌లు చేరాయి. వీటిలో ప్రభుత్వరంగ బ్యాంకులు కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఉన్నాయి. ఈ రెండు బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు సవరించాయి. పెరిగిన రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్టు పేర్కొన్నాయి. ఈ రెండు బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి.

### కెనరా బ్యాంక్ వడ్డీరేట్లు..

స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని కెనరా బ్యాంక్ సవరించింది. ఒక్కరోజు రుణాలపై రేటును ఐదు బేసిస్ పాయింట్లు పెంచడంతో రుణ రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి చేరుకోగా, నెల కాలపరిమితి రుణాలపై రేటు 7.95 శాతం నుంచి 8 శాతానికి, మూడు నెలల కాలపరిమితి రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.25 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.55 శాతం నుంచి 8.60 శాతానికి పెంచింది. మిగతా రుణాలపై వడ్డీరేటును యథాతథంగా ఉంచింది. ఏడాది రుణాలపై రేటు 8.75 శాతంగాను, రెండేండ్ల రుణాలపై వడ్డీరేటు 9 శాతం, మూడేండ్ల కాలపరిమితి రుణాలపై రేటు 9.05 శాతంగా ఉంచింది.

### బ్యాంక్ ఆఫ్ బరోడా వడ్డీరేట్లు..

పలు స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది బ్యాంక్ ఆఫ్ బరోడా. దీంతో ఒక్క రోజు రుణాలపై రేటు 7.80 శాతం నుంచి 7.85 శాతానికి సవరించిన బ్యాంక్..నెల రుణాలపై రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి, మూడు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతం నుంచి 8.20 శాతానికి, ఆరు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.45 శాతం నుంచి 8.50 శాతానికి పెంచింది. దీంతోపాటు అత్యధిక మంది రిటైల్ రుణాలు తీసుకునే ఏడాది కాలపరిమితి రుణాలపై వడ్డీరేటును కూడా 5 బేసిస్ పాయింట్లు సవరించడంతో రుణ రేటు 8.70 నుంచి 8.75 శాతానికి పెరిగింది.

## అమ్మకాల్లో రికార్డు సృష్టిస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్.. అన్ని కంపెనీలను వెనక్కి నెట్టి..



భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాలు ఇప్పటికీ మొత్తం ద్విచక్ర వాహన మార్కెట్‌లో సుమారు 10% మాత్రమే ఉన్నాయి. దీని అర్థం మరింత వృద్ధికి గణనీయమైన అవకాశం ఉంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు భారతదేశంలోని చాలా మంది ప్రజలు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను (జుఎలు) భవిష్యత్తు సాంకేతికతగా భావించేవారు. ఈ వాహనాలు విస్తృత వినియోగానికి ఇంకా పూర్తిగా సిద్ధంగా లేవని వారు నమ్మేవారు. కానీ పరిస్థితి వేగంగా మారిపోయింది. ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్‌ల అమ్మకాలు ప్రతి నెలా కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. ఈ పెరుగుతున్న ప్రజాదరణకు ఒక ప్రధాన ఉదాహరణ టీవీఎస్ మోటార్. ఇది ఇటీవల 10 లక్షల ఎలక్ట్రిక్ వాహనాల మొత్తం అమ్మకాల మైలురాయిని సాధించింది. తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ అయిన ుూ ఱబవవ తో జనవరి 2020లో జుఎ మార్కెట్‌లోకి ప్రవేశించింది. ఇది కేవలం కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండటంతో, ప్రారంభంలో అమ్మకాలు నెమ్మదిగా సాగాయి. ఆ తర్వాత కంపెనీ క్రమంగా దీనిని దేశవ్యాప్తంగా విడుదల చేయడంతో అమ్మకాలు క్రమంగా పెరిగాయి. ుూ జుఎ విభాగంలోకి ప్రవేశించినప్పుడు దాని మార్కెట్ వాటా కేవలం 1% మాత్రమే. 100,000 ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల లక్ష్యాన్ని చేరుకోవడానికి కంపెనీకి సుమారు మూడు సంవత్సరాలు పట్టింది. అయితే ఆ తర్వాత అమ్మకాలు గణనీయంగా వేగవంతమయ్యాయి. కేవలం 10 నెలల్లోనే మరో 100,000 వాహనాలు అమ్ముడయ్యాయి. కొన్ని సరఫరా సమస్యల కారణంగా 2023, 2024 సంవత్సరాలలో జుఎ పరిశ్రమ వృద్ధి కొద్దిగా మందగించింది. అయినప్పటికీ, ఏప్రిల్ 2025 నాటికి ుూ 300,000 ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను అధిగమించింది. దీనికి తోడు, కంపెనీ తన డీలర్ నెట్‌వర్క్‌ను విస్తరించడం వల్ల వినియోగదారుల విశ్వాసం పెరగడంతో పాటు అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి. ుూ 2025 అక్టోబర్, డిసెంబర్ మధ్య కేవలం మూడు నెలల్లోనే 700,000 నుండి 800,000 యూనిట్ల అమ్మకాలను సాధించింది. ఈ సమయంలో కంపెనీ తన కొత్త జుఎ ప్లాట్‌ఫారమ్, ఉత్పత్తులను కూడా ప్రవేశపెట్టి, డిమాండ్‌ను మరింత పెంచింది.

# కేవలం రూ.30,000కే ఇంట్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు.. ఇంత తక్కువలో ఎలాగంటే..!

సౌరశక్తికి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ పథకం మీ డబ్బును ఆదా చేయడమే కాకుండా, హరిత శక్తిని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతగానో దోహదపడుతుంది. మీరు కూడా దీర్ఘకాలంలో విద్యుత్ బిల్లుల ఒత్తిడి నుండి.. మండే వేసవి ఎండలలో ఏసీలు, కూలర్ల వాడకం వల్ల విద్యుత్ బిల్లు విపరీతంగా పెరుగుతుంది. అలాగే వర్షాకాలం, చలి కాలంలో ఏసీ కూలర్ల వాడకం తక్కువగా ఉన్నప్పటికీ హీటర్ల వాడకం పెరుగుతుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర ప్రభుత్వ 'ప్రధాన మంత్రి సూర్య ఘర్ మఫత్ బిజ్లీ యోజన' ప్రజలకు ఒక వరంలా నిలుస్తోంది. ఈ పథకం కింద ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం భారీ సబ్సిడీని అందిస్తోంది. దీనివల్ల మీ విద్యుత్ బిల్లు సగానికంటే ఎక్కువగా తగ్గుతుంది. శుభవార్త ఏమిటంటే ప్రభుత్వం ఈ పథకం కింద సబ్సిడీ కాలాన్ని మార్చి 31, 2027 వరకు పొడిగించింది. అంటే ఇప్పటివరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని వారికి ఇంకా గొప్ప అవకాశం ఉంది. 2024 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం ప్రధాన లక్ష్యం ప్రజలను సౌరశక్తి వైపు మళ్లించి, వారి జేబులపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించడం. సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కుటుంబాలు తమ సొంత విద్యుత్తును ఉత్పత్తి చేసుకోగలవు. ప్రస్తుతం ఈ పథకం దేశవ్యాప్తంగా ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో విపరీతమైన ఆదరణ పొందుతోంది. రాజధాని లక్నోతో సహా యూపీలోని అనేక నగరాల్లో ప్రజలు తమ ఇళ్ల పైకప్పులపై పెద్ద ఎత్తున సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకుని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ పథకంలో ఎంత సబ్సిడీ లభిస్తుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఒక వ్యక్తి తన ఇంట్లో 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుంటే దాని మొత్తం ఖర్చు సుమారుగా రూ.1.20 లక్షలు అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.60,000, రాష్ట్ర ప్రభుత్వం (ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్‌లో రూ.30,000) సబ్సిడీని అందిస్తాయి. కేంద్రంతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా సోలార్‌పై సబ్సిడీ అందిస్తున్నాయి. అంటే మొత్తం రూ.90,000 సబ్సిడీ తర్వాత లబ్ధిదారుడు తన జేబు నుండి కేవలం రూ. 30,000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకుంటే వారు గరిష్టంగా రూ.1.08 లక్షల సబ్సిడీని పొందవచ్చు. ఈ ఆర్థిక సహాయంతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం చాలా చౌకగా, సులభంగా మారింది. ఈ పథకం ప్రయోజనాలు మార్చి 31, 2027 వరకు అందుబాటులో ఉంటాయి. సౌరశక్తికి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ పథకం మీ డబ్బును ఆదా చేయడమే కాకుండా, హరిత శక్తిని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతగానో దోహదపడుతుంది. మీరు కూడా దీర్ఘకాలంలో విద్యుత్ బిల్లుల ఒత్తిడి నుండి శాశ్వత ఉపశమనం పొందాలనుకుంటే సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవడం మీకు ఉత్తమమైన ఎంపికగా ఉంటుంది.



# పాక్‌ను తిప్పేసిన దీప్తి, చరణి .. వరల్డ్‌కప్‌ను ఘనంగా ఆరంభించిన భారత్..!



ఐసీసీ టోర్నీల్లో మరోసారి భారత జట్టు జోరుకు పాకిస్థాన్ తలొగ్గింది. మహిళల టీ20 ప్రపంచకప్ లీగ్ దశ తొలి మ్యాచ్‌లో 170 పరుగుల ఛేదనలో పాక్‌కు టీమిండియా స్పిన్నర్లు ముచ్చెమటలు పట్టించారు. బర్మింగ్‌హమ్‌లో స్పిన్నర్లు దీప్తి శర్మ(5-10). శ్రీ చరణి(3-21)లు దాయాది టాపార్డర్‌ను కూల్చివేయడంతో పాకిస్థాన్‌ను 64 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత ఓపెనర్ స్మృతి మంధాన(68) అర్ధ శతకంతో కదం తొక్కగా.. హర్మన్‌ప్రీత్ కౌర్(36) కెప్టెన్ ఇన్నింగ్స్, రీచా ఘోష్() తుఫాన్ బ్యాటింగ్‌తో రెచ్చిపోయారు. పొట్టి ప్రపంచకప్ ఆరంభ పోరులో భారత్ జయభేరి మోగించింది. మెగాటోర్నీలో దాయాదిపై రికార్డును కొనసాగిస్తూ హర్మన్‌ప్రీత్ సేన 64 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 171 పరుగుల ఛేదనలో ఓపెనర్ మునీబా అలీ(41) ఒక్కామే దూకుడుగా ఆడినా.. దీప్తి శర్మ(5-10), శ్రీ చరణి(3-23)లు తిప్పేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పారు. ఓవర్లో రెండు వికెట్లు తీసిన దీప్తి ఐదో వికెట్ సాధించింది. దాంతో, పాక్ అదే తడబాటుతో 110 పరుగులకే ఆలౌటైంది.

### మంధాన మెరుపులతో..

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియాను ఆదిలోనే పాక్ బౌలర్లు కష్టాల్లోకి నెట్టారు. షఫాలీ వర్మ(5), జెమీమా రోడ్రిగ్స్(1)లు విఫలమైనా ఓపెనర్ స్మృతి మంధాన(68) నిలబడింది. దాయాది బౌలర్లను కాచుకున్న మంధాన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(36)తో కలిసి జట్టును ఆదుకుంది. కౌర్ స్టాండ్ ఇవ్వగా.. మంధాన అటాకింగ్ గేమ్‌తో పాక్ బౌలింగ్ దళాన్ని చీల్చి చెండాడింది. రెండుసార్లు మంధానను ఔట్ చేసే అవకాశాన్ని పాక్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. బౌండరీలతో విరుచుకుపడిన మంధాన అర్ధ శతకంతో జట్టుకు మంచి స్కోరందించింది. కానీ, స్వల్ప తేడాకే కౌర్, మంధాన ఔటవ్వగా.. డెత్ ఓవర్లలో రీచా ఘోష్(34) బ్యాట్ ఝులిపించింది. దీప్తి శర్మ(12)తో కలిసి ధనాదన్ ఆడిన రీచా.. తస్మియా రుబాబ్ వేసిన 19వ ఓవర్లో 4, 6, 4, 4తో 23 రన్స్ పిండుకుంది. చివరి ఓవర్లో 15 పరుగులే రావడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది.



## వినీసియస్ గోల్..
# గట్టెక్కిన బ్రెజిల్

ఫిఫా వరల్డ్ కప్‌లో టైటిల్ ఫేవరెట్ బ్రెజిల్‌కు తొలి మ్యాచ్‌లోనే గట్టి సవాల్ ఎదురైంది. శనివారం అర్ధరాత్రి మొరాకోతో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో వినీసియస్ జూనియర్ చేసిన అద్భుతమైన గోల్‌తో సాంబా టీమ్ ఓటమి తప్పించుకుంది. టాప్-10 జట్ల మధ్య ఈ థ్రిల్లింగ్ ఫైట్ 1-1తో డ్రాగా ముగిసింది. 21 నిమిషంలోనే ఇస్మాయిల్ సైబారి కొట్టిన గోల్‌తో మొరాకో 1-0తో ఆధిక్యం అందుకుంది. దాంతో స్టేడియంలోని బ్రెజిల్ అభిమానులు ఒక్కసారిగా నిశ్శబ్దంలో మునిగిపోయారు. అయితే లెఫ్ట్ వింగర్ వినీసియస్ జూనియర్ ప్రత్యర్థి డిఫెన్స్‌లోకి చొచ్చుకెళ్లాడు. 32వ నిమిషంలో మొరాకో గోల్ కీపర్ యాసిన్ బౌనౌను దాటుకుంటూ బంతిని నెట్ లోకి పంపి స్కోరు 1-1తో సమం చేశాడు. ఆ తర్వాత మరో గోల్ రాకపోవడంతో మ్యాచ్ డ్రా అయింది. ఇదే గ్రూప్ లో స్కాట్లాండ్ 1-0 తేడాతో హైతీపై విజయం సాధించగా..గ్రూప్-డిలో ఆస్ట్రేలియా 2-0తో తుర్కియే జట్టును ఓడించింది. మరోవైపు ప్రపంచకప్‌లో ఖతార్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్-బి లో భాగంగా స్విట్జర్లాండ్‌తో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఆఖరి నిమిషంలో గోల్ కొట్టి 1-1తో డ్రా చేసుకుంది. తద్వారా ప్రపంచకప్ చరిత్రలో ఖతార్ తొలి పాయింట్ అందుకుంది. ఫస్టాఫ్‌లోనే లభించిన పెనాల్టీకి స్విస్ ప్లేయర్ బ్రీల్ ఎంబోలో గోల్ కొట్టాడు. నిర్ణీత సమయం ముగిసే వరకూ ఆధిక్యాన్ని కాపాడుకోవడంతో స్విస్ టీమ్ విజయం ఖాయం అనిపించింది. కానీ, ఇంజూరీ టైమ్ 94వ నిమిషంలో హోమామ్ అమిన్ అందించిన క్రాస్‌ను బౌలెం ఖౌఖి హెడర్ ద్వారా గోల్ పోస్ట్‌లోకి పంపి మ్యాచ్‌ను డ్రా చేశాడు.

# కామన్వెల్త్ గేమ్స్ జట్టులో నీరజ్



ఒలింపిక్ చాంపియన్, భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా కామన్వెల్త్ గేమ్స్ లో పాల్గొనే అథ్లెటిక్స్ జట్టుకు ఎంపికయ్యాడు. మొత్తం 32 మంది సభ్యులతో కూడిన భారత అథ్లెటిక్స్ జట్టును అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) ఆదివారం ప్రకటించింది. అయితే, రాబోయే టోర్నమెంట్లలో నిర్దేశిత క్వాలిఫయింగ్ ప్రమాణాలను నీరజ్ సాధించాల్సి ఉంటుందని సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. వెన్ను గాయం నుంచి కోలుకున్న చోప్రా మరో 10 రోజుల్లో తిరిగి పోటీల్లోకి దిగనున్నాడు. ఈ మెగా ఈవెంట్‌లో భారత్ తరఫున బరిలోకి దిగాలంటే నీరజ్ కనీసం 82.61 మీటర్ల క్వాలిఫయింగ్ మార్కును అందుకోవాల్సి ఉంటుంది. పురుషుల జావెలిన్ త్రో విభాగంలో రోహిత్ యాదవ్, యశ్వీర్ ఇప్పటికే అర్హత మార్కును సాధించి జట్టుకు ఎంపికయ్యారు.




## ధీరజ్ 'గోల్డెన్ డబుల్'.. ఆర్చరీ వరల్డ్ కప్‌లో రెండు స్వర్ణాలు
### తెలుగు ఆర్చర్ అద్భుత ఘనత

అంటాల్యా భారత స్టార్ ఆర్చర్, తెలుగు కుర్రాడు బొమ్మదేవర ధీరజ్ అర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-3 టోర్నీలో అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ ఆటలో అజేయ శక్తిగా ఉన్న దక్షిణా కొరియా జోరుకు బ్రేక్ వేస్తూ గంటల వ్యవధిలోనే రెండు స్వర్ణాలు నెగ్గి ఔరా అనిపించాడు. 17 ఏండ్ల యువ కెరటం కుంకుమ్ మొహోద్‌తో కలిసి మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌తో పాటు పురుషుల వ్యక్తిగత రికర్వ్ విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకొని తన కెరీర్లోనే చిరస్మరణీయమైన 'గోల్డెన్ డబుల్' సాధించాడు. ఆదివారం జరిగిన పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఫైనల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ అయిన 24 ఏండ్ల ధీరజ్ 7-3 తేడాతో , పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత, దక్షిణ కొరియా దిగ్గజం లీ వూ సియోక్‌కు షాకిచ్చాడు.

# ఫెరారీ కారుతో హామిల్టన్ తొలి విజయం




ఫార్ములా వన్ స్టార్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫెరారీ జట్టులో చేరిన రెండేండ్ల తర్వాత తొలి రేసు విజయాన్ని అందుకున్నాడు. ఆదివారం హోరాహోరీగా జరిగిన బార్సిలోనా గ్రాండ్ ప్రి రేసులో హామిల్టన్ అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. గతంలో మెర్సిడెస్ జట్టు తరఫున 2024 జూలైలో బెల్జియం జీపీ గెలిచిన హామిల్టన్.. మళ్లీ ఇన్నాళ్లకు ఓ రేసులో నెగ్గాడు. దీంతో అతని కెరీర్ రికార్డు విజయాల సంఖ్య 106కు చేరింది. రేసులో దూసుకెళ్లిన హామిల్టన్.. పోల్ పొజిషన్ నుంచి రేసును ఆరంభించిన జార్జ్ రస్సెల్‌ను వెనక్కి నెట్టి మరీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. లూయిస్ అందరికంటే వేగంగా (1:32:28.105సె) పోడియం ఫినిష్ చేయగా. మెర్సిడెస్ డ్రైవర్ రస్సెల్ (ం19.561సె)రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు.



# గుండె పేలిపోతోందే..!

సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, ఘట్టమనేని రమేశ్‌బాబు తనయుడు ఘట్టమనేని జయకృష్ణని చిత్రసీమకు పరిచయం చేస్తూ అజయ్‌భూపతి తెరకెక్కిస్తున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. రవీనా టాండన్ కుమార్తె రషా తడాని కథానాయికగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని పి.కిరణ్ నిర్మిస్తున్నారు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలన్నీ సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఈ సినిమాలోని మూడో పాటకు చెందిన అప్డేట్‌ని మేకర్స్ అందించారు. 'గుండె పేలిపోతోందే..' అంటూ సాగే ఈ పాటను ఈ నెల 16న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ఓ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. దేవాలయం నేపథ్యంలో కనిపిస్తున్న హీరోహీరోయిన్లను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. వారి ప్రేమలోని భావోద్వేగాలను ఆవిష్కరిస్తూ, ఫీల్‌గుడ్ వైబ్‌ని ఈ పోస్టర్ క్రియేట్ చేస్తున్నది. ప్రఖ్యాత నటుడు మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జయకృష్ణ ఘట్టమనేని? నిర్మాణం: చందమామ కథలు.

# అందం అభినయం ఉన్న అవకాశాలు మాత్రం లేవు.. రెజీనా లేటెస్ట్ పిక్స్



అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది జీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమా తర్వాత రొటీన్ లవ్ స్టోరీ , కొత్త జంట సినిమాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందింది. తెలుగులో చివరిగా ఉత్సవం అనే సినిమాలో నటించింది ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు.



రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ తన గ్లామర్ తో పాటు నటన పరంగానూ మెప్పిస్తుంది. తాజాగా రెజీనా కసాండ్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది.



## ఎన్టీఆర్ పాతాళ భైరవి హీరోయిన్.. స్టార్ హీరోలతో సినిమాలు.. చివరకు అవకాశాలు తగ్గి.. అనాథగా మారి..

వెండితెరపై ఒక వెలుగు వెలిగి, కోట్లాది మంది అభిమానుల మనసులలో సుస్థిర స్థానం సంపాదించుకున్న తారలు అవకాశాలు సన్నగిల్లినప్పుడు అనామకంగా మారిపోవడం సినీ పరిశ్రమలో విషాదకర వాస్తవం. పాతాళ భైరవి చిత్ర కథానాయిక మాలతి జీవితం ఇందుకు ఒక నిదర్శనం. అద్భుతమైన ప్రతిభ ఉన్నప్పటికీ, ఆమె చివరి రోజులు దీనంగా, ఒంటరితనంతో ముగిశాయి. మాలతి 1926లో ఏలూరులో జన్మించారు. ఆమె తండ్రి గొల్లపూడి సూర్యనారాయణ మాలతి ఐదవ ఏటనే కన్నుమూశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఆమె తల్లి చదువుతో పాటు సంగీతం నేర్పించారు. మాలతి చిన్న వయసులోనే వీరాచారిని వివాహం చేసుకున్నారు. ఆమె భర్త వీరాచారి మోతేవారి నాటక సంస్థలో, ఆ తర్వాత సురభి నాటక సమాజంలో పనిచేశారు. మాలతి గాత్ర మాధుర్యాన్ని గుర్తించిన వీరాచారి ఆమెను ప్రోత్సహించారు. మద్రాస్ వెళ్లి గ్రామఫోన్ కంపెనీలో పాడే అవకాశాలు సంపాదించారు. కచదేవయాని రికార్డులలో పాల్గొనడమే కాకుండా కొన్ని సోలో పాటలు కూడా పాడారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020